నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**జీవితం..!**

మనిషి పుట్టినప్పుడు
శత్రువులు, మిత్రులు ఉండరు.
అలాగే చనిపోయిన తరువాత కూడా
శత్రువులు, మిత్రులు ఉండరు.
అయితే మధ్యలోనే మనం చేసే
పనులవల్ల, మన మాట తీరువల్లే
మనకు శత్రువులు, మిత్రులు
ఏర్పడతారు.....!

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 82 బుధవారం, డిసెంబర్ 17, 2025 , పేజీలు - 12 వెల : 2/-



## నేషనల్ హెరాల్డ్ కేసులో
# సోనియా, రాహుల్‌లకు ఊరట

**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మిగతా2లో...

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

- పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?




## హైదరాబాద్‌కు
# ఐఐఎంను ఇవ్వండి

- అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం
- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 :** హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. మిగతా2లో...




## బిఆర్‌ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

- వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు

## మోడీతో భేటీ అంశాలు బయటకు
# ఎలా వచ్చాయి?

**ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా**




**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 :** తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు మిగతా2లో...

## దాడులపై మౌనం వహిస్తే
# ప్రతిదాడులు తప్పవు

**గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది**

**కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ**



**హైదరాబాద్,డిసెంబర్ 16 :** గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స మిగతా2లో...

## నేడు మూడో విడత పంచాయితీ సమరం

**పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్**

**మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన**

**నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం**




## పరకామణి లెక్కింపు
# ఇంకా పాతపద్దతేనా?

**ఆధునీకరణ దిశగా సాగాలి...ఎఐ వినియోగం చేపట్టండి**

**ఎపి హైకోర్టు కీలక సూచనలు**




**అమరావతి,డిసెంబర్ 16 :** టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్దతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు మిగతా2లో...



## మంత్రివర్గ విస్తరణపై
# ఊహాగానాలు

**మంత్రుల తొలగింపు వార్తలు అబద్ధం**

**చేరికలే తప్ప తొలగింపు ఉండదన్న పిసిసి చీఫ్**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 :** తెలంగాణలో మంత్రిమండలి విస్తరణపై చాలా రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడే అవకాశం ఉంది. జనవరిలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని మిగతా2లో...



## నరేగా పేరు మార్పుపై 17న కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పునకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు నిచ్చింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు హక్కుల ఆధారిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, దానిని కేంద్రం నుండి నియంత్రించే దాతృత్వ సంస్థతో భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. గాంధీజీ వారసత్వంపైన, కార్మికులు, వారి హక్కులైనా బిజెపి కుట్ర పూరితంగా దాడి చేస్తోంది. మహాత్మాగాంధీ పేరును, ఆయన విలువలను తుడిచేయడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న జిల్లా ప్రధాన కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటాలతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేసింది.

## కొత్త సర్పంచ్‌లు
# గ్రామాభివృద్ధిలో దూకాలి

- పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి
- సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,డిసెంబర్ 16 :** కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాల న్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి మిగతా2లో...

## హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు.

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రిమండలిలో మరో ఇద్దరు మంత్రులను తీసుకోవడానికి వీలుంది, అంటే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురిని తొలగిస్తారనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే, ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను మహేష్ గౌడ్ తోసిపుచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. దీనిపై మహేష్ గౌడ్ స్పందిస్తూ, ఆ ఇద్దరు మంత్రులు కేబినెట్‌లో కొనసాగుతారని స్పష్టత ఇచ్చారు. కేబినెట్‌లో తీసివేతలు ఉండవని, కేవలం చేరికలే ఉంటాయని ఆయన అన్న మాటలు కొందరికి ఊరట కలిగించాయి. కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించిన తర్వాతే ఆయన ఈ ప్రకటన చేశారా లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చలు జరిగాయా అనే చర్చ రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. కొంతమంది మంత్రులపై వివిధ రకాల ఆరోపణలు ఉన్నాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, వారిని తొలగించే అవకాశం లేదని, అయితే శాఖల మార్పు మాత్రం ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శాఖల మార్పులు చేసే విషయంలో కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుంది, అయితే ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కూడా కొంత స్వేచ్ఛను ఇచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనేది ప్రధానంగా చర్చనీయాంశమైంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటారా లేదంటే కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జనవరిలో జరగబోయే ఈ విస్తరణతో కేబినెట్ పూర్తిస్థాయిలో కొలువుదీరే అవకాశం ఉంది.

## దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు.

## సింగరేణి సిఎండిగా కృష్ణ భాస్కర్




**హైదరాబాద్,డిసెంబర్ 16 :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్ ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

మనీలాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. నేషనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యు) గత నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇడి అందించిన సమాచారం ఆధారంగా ఇఒడబ్ల్యు ఈ నివేదికను సమర్పించింది.

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

- పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?

**ఆదిలాబాద్,డిసెంబర్ 16 :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు పక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్ 16 :** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

## నేడు మూడో విడత పంచాయితీ సమరం

**హైదరాబాద్,డిసెంబర్ 16 :** తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు

- 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 16 :** తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది.

## జిల్లాలో ఈ నెల 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో హుజూరాబాద్ , వీణవంక మండలాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను పరిశీలించారు.





**చర్చ - కరీంనగర్** ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఏరులై పారిన మద్యం డబ్బు పంపిణీ



**చర్చ:- హుస్నాబాద్ సిద్దిపేట జిల్లా :** రాష్ట్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో మద్యం ఏరులై పారుతుందని విచ్చలవిడిగా డబ్బు పంపిణీ జరుగుతున్నదని అనేక ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఫలితంగా ప్రజాస్వామ్యం పరిహా సించ బడుతున్నదని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనా చారి మాట్లాడుతూ... ఏ ఎన్నికలైనా ప్రజాస్వామ్యయుతంగా జరగాలి కానీ జనరల్ ఎన్నికలైనా, పంచాయితీ ఎన్నికలైనా డబ్బు మాయంగా మారాయని నోటుతో ఓటు కొనుక్కోవడం. మద్యం, మటన్, చీరలు సారెలు పంపిణీ చేయడం ఓటును అంగడి సరుకుగా మార్చడం అత్యంత బాధాకరమన్నారు. ప్రజలను దోచుకొని అక్రమంగా డబ్బు కూడ బెట్టిన వారు డబ్బు సంచులతో ఎన్నికలలో పోటీ చేస్తున్నారన్నారు. ఫలితంగా ఓటును అమ్మేవారు కొనే వారుగా ఎన్నికల వ్యవస్థ తయారైందన్నారు. డబ్బులు కుమ్మరించి గెలవడం తరువాత అక్రమంగా సంపాదించడం రాజకీయాలను వ్యాపారంగా మారిందన్నారు. వీటి నన్నిటిని అరికట్టడంలో ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమైనారు. ఫలితంగా ప్రజాస్వామ్యం ధన స్వామ్యంగా మారి సామాన్యులు నిజాయితీ పరులు ఎన్నికలలో పోటీ చెయ్యలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదం గురికాకుండా చైతన్యంతో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛంద సంస్థలు, క ృషి చేయాలని ఎగ్గోజు సుదర్శనా చారి పిలుపునిచ్చారు.

## రత్నాపూర్ రేణుక ఎల్లమ్మ గుడి లో దొంగతనం




**చర్చ : రామగిరి ,** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం లో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. దేవాలయంలోని అమ్మవారి పైన ఉన్న అర తులం బంగారు పుస్తేలు, గుండ్లు, 12 తులాల వెండి సామాగ్రి, వడ్డాణాలు, దొంగలు ఎత్తుకెళ్లారు. ఆలయంలోని హుండీ పగలగొట్టి, అందులోని డబ్బులను తీసుకుని హుండీని దూరంగా పొదలలో పడేశారు. దొంగలు ఎత్తుకెళ్లిన ఆభరణాల విలువ సుమారు రూ. 63 వేల వరకు ఉంటుందని గౌడ సంఘం అధ్యక్షులు ముక్కెర కుమార్ రామగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రామగుండం కమిషనరేట్ నుండి డాగ్స్ స్క్వాడ్ వచ్చి దొంగలు ఎటువైపు పారిపోయి ఉంటారని పరిసరాలను పరిశీలించాయి.

## మంథని మార్కెట్ వ్యాపారస్తులకు హైకోర్టు లో ఊరట

IA PRAYER

to direct the respondents not to demolish any remaining part of the existing market and not to dispossess or interfere with the vending activities of the petitioner and similarly placed vendors in the old Manthani market, and not to insist upon their shifting to the temporary sheds, and to maintain status quo with respect to possession and vending rights, pending disposal of the writ petition and pass




**చర్చ:కమాన్ పూర్ :** తరలింపు, కూల్చివేతలు నిలిపి వేయాలని పిటిషన్ దారులకు మార్కెట్ తరలింపు కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ తాత్కాలిక నిర్మాణాలు చేసేదాకా రెండు నెలల పాటు గడువు ఇస్తూ, నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత వారికే కేటాయింపు చేయాలన్న షరతులు విదిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే... పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న పాత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ లో కొత్త నిర్మాణాల కోసం గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 4కోట్ల రూపాయలు మంజూరు చేశారు.ఈ మేరకు దాదాపు 50 మందికి పైగా ఉన్న కూరగాయలవ్యాపారు ల కోసం బొక్కల వాగు కట్టపై దాదాపు 40షెడ్ లను తాత్కాలికంగా వెదురు తడకలతో ఎలాంటి సౌకర్యాలు లేకుండా, ఎండకు, వానకు, చలికి, కుక్కలు, పందులు, కోతుల నుండి రక్షణ లేకుండా కొత్త మార్కెట్ నిర్మాణం అయ్యే రెండు మూడు ఏండ్ల దాకా వ్యాపారం చేసుకోవడానికి నాలుగున్నర లక్షలతో నాసిరకం సామాగ్రి తో నిర్మాణం చేసి వ్యాపారస్తులను బలవంతంగా తరలించడానికి గాను మంథని మున్సిపల్ రెండు రోజుల నుండి పలు శెట్టర్ల ను ఖాళీ చేయిస్తూ కూల్చి వేతలు మొదలు పెట్టినారు.అదేవిధంగా గాజులు, పూసలు, ఇతర అలంకరణ సామాగ్రి వ్యాపారులు 15మంది,మసాలా, ఆలుగడ్డ, ఉల్లిగడ్డల వ్యాపారులు మరో 8మంది ఉండగా వీరికి ఎలాంటి పునరావాసం కల్పించకుండా ఉన్న షేట్టర్లను ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు హుకుం జారీ చేసి, ఆ పక్కనే పునాది స్థాయిలో ఉన్న కట్టడాలను రెండు రోజుల కింద తొలగించి, మిగతా వారికి రెండు రోజుల సమయం ఇస్తూ అల్టీమేటం జారీ చేశారు.త్వరలో కూరగాయల మార్కెట్, ఆతరువాత చికెన్, మటన్ మార్కెట్ తరలించడానికి మున్సిపాలిటీ అన్ని రంగం సిద్ధం చేసుకొన్నారు. దీనిపై మంథని కూరగాయలు మర్చేంట్ వెలారే అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధం రవీందర్, ఉపాధ్యక్షులు కోరవేనా సతీష్, స్ట్రీట్ వెండర్ ఎడ్ల సాగర్ తదితరులు మంథని మార్కెట్ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదు గానీ మా వ్యాపారం గురించి ఎలాంటి జాగ్రత్త లు తీసుకోకుండా చట్ట ప్రకారం మాకు సరియైన సౌకర్యాలతో పునరావాసం కల్పించకుండా, అది కూడా మార్కెట్ కూల్చి వేతకు దాదాపు 7లక్షల రూపాయలకు పైగా నిధులతో ఈ -ప్రోక్యూర్ టెండర్ దాఖలు కోసం ఈనెల 11 నుండి ఈనెల 16వరకు గడువు ఇచ్చి, డెమోలిషన్ టెండర్ అగ్రిమెంట్ కాక ముందే మున్సిపాలిటీ అతి ఉత్సాహంతో మార్కెట్ కూల్చివేత పనులు మొదలు పెట్టడం పై వ్యాపార లు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఓవైపు రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు కాగానే మంథని మున్సిపల్ అధికారులు వెజ్ మార్కెట్ కరెంటు కట్ చేయడమే కాకుండా అఘమేఘాల మీద మంథని మున్సిపల్ కమిషనర్ రాత్రికి రాత్రే మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కి ఇంస్ట్రక్షన్స్ పంపి మార్కెట్ వ్యాపారస్తులకు అన్ని సౌకర్యాలతో తాత్కాలిక షెడ్లు వేసి తరలింపు కొరకు పనులు సిద్ధం చేశామని, గత మూడు నెలలుగా పలు దఫాలుగా వారితో చర్చలు జరిపామని, అందుకు కొందరు అంగీకారం తెలుపారని దాఖలు అయిన రిట్ పిటిషన్ ను డిస్మిస్ చేయాలని మున్సిపల్ అధికారులు కోరారు.కాగా ఇట్టి పిటిషన్ పై మంగళవారం విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్ సేన రెడ్డి మున్సిపాలిటీ అధికారులు వ్యాపారస్తులకు సరియైన పునరావాసం కల్పించేంత వరకు ఎలాంటి పనులు చేపట్ట రాదనీ, రెండు నెలల్లో వ్యాపారస్తులకు కావాల్సిన సౌకర్యాలతో షెడ్ లు నిర్మాణం చేసిన తర్వాత మాత్రమే వారిని తరలించాలని, ఆ తర్వాత నూతనంగా నిర్మాణం చేసిన మార్కెట్ లో తిరిగి వారికి కేటాయింపు చేయాలని, ఇవన్నీ కూడా తెలంగాణ స్ట్రీట్ వెండర్స్ చట్టం 2014 మరియు పునరావాస సెక్షన్ల పాటిస్తూ చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.కాగా ఇట్టి పిటిషన్ ను హైకోర్టు న్యాయవాది శ్రీమతి షకీరా బేగం దాఖలు చేయగా హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ పిటిషన్ దారుల తరఫున తమ వాదనలు వినిపించారు.

## పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 63 పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు
- పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించాలి
- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్







**చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:-** పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ పిల్లలకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు బలమైన పునాది అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని, వీటిలో చదువుతున్న పిల్లలకు యూనిఫామ్, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని, ఈ దశలో అందించే విద్య, ఆటలు, అభ్యాస సామగ్రి పిల్లల సర్వతోముఖ అభివ ృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలో మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం







**చర్చ :- బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 16, 2025:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 16, 2025న జరుగనున్న మూడవదశ గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్ష సమా వేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.ఎన్నికల వివరాలు:మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజూరాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి. గ్రామ పంచాయితీలు: 111మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034ముఖ్య భద్రతాంశాలు: ప్రతి మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.?బలగాల మోహరింపు: ప్రతి పోలింగ్ స్టేషన్లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ను కేటా యించారు. ఈ ఫోర్స్లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్తో సిద్ధంగా ఉంటారు.పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచార ం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది కేటాయింపు: మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్ లతో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సి.సి. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. కమ్యూనికేషన్ %&% నిఘా:సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతా మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.నిషేధాజ్ఞలు: శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.విజయోత్సవ ర్యాలీలపై నిషేధం: ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# దాతల వితరణ ప్రోత్సాహం మరువలేనిది

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** మంగళవారం తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం డి కిష్టాపురం వాసులు తూము వెంకటనారాయణ, శ్రీమతి షర్మిల దంపతుల కుమార్తె కుమారి చంద్రిక సుమారు ఆరు వేల రూపాయల విలువ చేసే సిఏటీ ఎంఏటీ కోచింగ్ బుక్స్ భవిష్యత్తు తరాల విద్యార్థుల ఉపయోగార్ధము కొత్తగూడెం జిల్లా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు మణిమృదుల కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కొత్తగూడెం లైబ్రరీకి లైబ్రేరియన్ విజ్ఞప్తి మేరకు కుర్చీలు, లైబ్రరీ లో మంచినీటి సౌకర్యార్థం కూల్%డ%హాట్ వాటర్ డిస్పెన్సర్, విద్యార్థులకు ఉపయోగకరమైన ఎంబీఏ ,ఇతర పుస్తకాలు కూడా అందజేయడం జరిగింది అని ఇకముందు కూడా మా వంతుగా వీలును బట్టి అందజేయడం జరుగుతుంది అని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని ఆకాంక్షించారు. సభ్యులు రిటైర్ ఉపాధ్యాయులు కే సామ్యూల్ మాట్లాడుతూ




బుక్స్ చదవటం వల్ల విద్యార్థులకు కలిగే ఉపయోగాలు, భవిష్యత్తు ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీ సీతారామ శాస్త్రి, మైనేని నాగేశ్వరరావు, కొండా రాములు, గురుమూర్తి, జోసెఫ్ మరియు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కొరకు వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథ పాలకురాలు గుమ్మడి మణి మృదుల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠకులు సిబ్బంది పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో**



**చర్చ భద్రాద్రి కొత్తగూడెం** కొత్తగూడెం లీగల్: జనవరి 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**

జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలు, సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం




జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు. మూడో విడుతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-619, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-134, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-168, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-184, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-183 లను గుర్తించినట్లు తెలిపారు.

# కొండాపూర్ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో



**చర్చ:- హుస్నాబాద్:**

ఆదివారం రోజు జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన మార్క రాజ్ కుమార్ గారిని మరియు ఉప సర్పంచ్ బింగి రాజు గార్లను మరియు వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఇచ్చే అన్ని సంక్షేమ పథకాలు మనకు అందే విధంగా చూస్తానని, మరియు నూతన పద్మశాలి భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, అధ్యక్షులు బింగి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బింగి గణేష్, కోశాధికారి తౌటు విశ్వనాథం, మిగతా సభ్యులు తౌటు రాజారాం, తౌటు నరేష్, బింగి గణేష్, బూర్ల రాజు, బూర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం ప్రభుత్వం అడుగులు

**- మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడానికి కుట్ర**

**- కొత్త బిల్లులో కనీసం కూలీ రేట్లు పెంచాలన్న సోయి కూడా లేని కేంద్ర ప్రభుత్వం**

**- తెలంగాణ లోని కేంద్ర మంత్రులు, ఎంపీ లు ప్రజలకు సమాధానం చెప్పాలి**

**- ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాది హామీ పథకం నూతన బిల్లుపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

**చర్చ :-కరీంనగర్**

20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ యుపిఏ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



అన్నారు. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఎఒక్క పథకం తీసుకురాకపోగా మారిన సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేస్తున్నామని పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికి కనీసం కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచా రని అన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశం లో పిట్టల రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, మేకల నర్సయ్య, రమణా రెడ్డి, సుదర్శన్, మేరాజ్, మాసుం ఖాన్, తోట అంజయ్య, బషీర్, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్, అష్రఫ్, బత్తుల రాజ్ కుమార్, బషీర్, భారీ, సాయిరాం, ఉప్పరి అజయ్, యోనా తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి సర్పంచ్ శ్రీ మేడూరి రామారావు నీ సన్మానించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**చర్చ : వైరా డిసెంబర్ 16** గొల్లపూడి లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీ మేడూరి రామారావు వైరా రాందాస్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిశారు, అఖండ మెజార్టీ సాధించిన సర్పంచిని శాలువాతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో %మీూా% మాట్లాడుతు ఈది గొప్ప విజయం అని, గొల్లపూడి ప్రజలకు ఈవిజయం అంకితం చేస్తున్నని, త్వరలో జరగపోయే , జడ్పీటీసీ ఎన్నికలో కూడా విజయ దుందుభి మోగించాలి అనివారుకోరారు ,ఇన్నాళ్లు అభివృద్ధి కి గొల్లపూడి నోచుకోలేదు అని త్వరలో గొల్లపూడి లో పర్యటన ఉంటుందని అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతనని, వారుచెప్పారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల నాయకులు %ాఖ%. సైద, ముళ్లపాటి సీతారాములు , మేడూరి శ్రీనివాసరావు , మిట్టపల్లి సతీష్ ,వెంకటప్పయా, పెండాల కోటేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**- శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం.**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడి.**

**చర్చ,గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిర్వహించేందుకు బారీ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్ లో మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల నాలుగు మండలాల్లో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్ ఉన్నట్లు తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి ఐదు మండలాలలో 102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో, 128పోలింగ్ లొకేషన్స్ ఉన్నట్లు తెలిపారు. మొత్తం రామగుండం కమిషనరేట్ పరిధి లో 1720




పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 563 గుర్తించినట్లు తెలిపారు. ఎన్నికల విదులలో ఇద్దరుడీసీపీలు, ఏడుగురు ఏసీపీలు, 32 మంది సీఐలు, 97 మంది ఎస్ఐలు ,270 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 520 మంది కానిస్టేబుళ్లు, 240 మంది హోం గార్డులు ,190 మంది ఆర్మ్డ్ సిబ్బంది, 54 మంది టీమ్స్, 57 మంది రూట్ మొబైల్ పార్టీలు, 200 ఇతర సిబ్బంది మొత్తం1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బుల పంపిణీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు , ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# మూడవ దశ పంచాయతీ ఎన్నికల కోసం పోలీస్ సిబ్బందికి సూచనలు

**౦-పాల్గొన్న ఉన్నతాధికారులు ఎసిపి,డిసిపి-**

**చర్చ, సత్తుపల్లి:** ఏసీపీ కల్లూరు మరియు అదనపు డీసీపీ ఏఆర్ , సత్తుపల్లి ఎస్హెచ్ఓ మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు విధులకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌కు కేటాయించిన సిబ్బందికి వివరించారు మరియు ఎన్నికలు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టాటిక్ ఫోర్స్, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ విధులకు సంబంధించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అసంఘటిత కార్మికులకు అండ సిపిఐనే

- కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ పోరాట ఫలితమే
- హక్కుల సాధన, పరిరక్షణకు ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించండి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



చర్చ కొత్తగూడెం సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండగా నిలబడి వారి హక్కులను పరిరక్షిస్తూ, నూతన హక్కులను సాధించిపెడుతుంది ఎర్ర జెండానేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన కొత్తగూడెం డివిజన్ హమాలీ కార్మికుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని, పోరాటాలు సాగిస్తేనే హక్కులు ఏర్పడతాయని అన్నారు. హక్కుల సాధనకు, పరిరక్షణకు ఎర్ర జెండాపై పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గరీబ్ పేట, హేమచంద్రాపురం తదితర పంచాయతీల్లో హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో ఉంన్నారని, విజ్ఞతతో అలోచించి ప్రజలు, కార్మికులకు పోరాడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా రామాంజనేయ కాలనీ సర్పంచి, 12మంది వార్డు సభ్యులు కూనంనేనిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు.

# విలువలతో కూడిన విద్యకు

- లైన్స్ క్వెస్ట్.
- విద్యార్థులను తీర్చిదిద్దేందుకు శిక్షణ



చర్చ, సత్తుపల్లి: విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంచటానికి,విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధి ధ్యేయంగా "లైన్స్ క్వెస్ట్ " నిర్వహిస్తున్నట్లు శిక్షకురాలు కొండపల్లి రేణుక అన్నా రు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యా యులకు శిక్షణ నిర్వహించారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్ర మంలో రేణుక మాట్లాడుతూ. విలువ లతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో.ఇంట్లో, బయట విద్యార్థుల ప్రవర్తనను మెరుగుపరచడం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో.అనేక సంవత్సరాలుగా టీచర్లకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులలోఆత్మవిశ్వాసం ,స్నేహ సంబంధాలు, కుటుంబ సంబంధాలు ,లక్ష్యాలు పెంపొందించడానికి రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు జరిగే కార్యక్రమం శిక్షణ కార్యక్రమం వారికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యాక్రమానికి ప్రిసైడింగ్ ఆఫీసర్గా వ్యవహరించిన పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తయారు చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోసత్తుపల్లి ప్రాంతంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ జిఈటి గవర్నర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, జంగా సత్యనారాయణ, పెనుగొండ రమేష్, ప్రిన్సిపల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జి-త్రీ, ఎ.పి.ఎ.ఏరియాలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పర్యటన



చర్చ : రామగిరి,సింగరేణి సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు, మంగళ వారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి ఏరియా పర్యటనకు విచ్చేసిన సందరర్భముగా రామగుండం-3, ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లను మర్యాద పూర్వకంగా కలిశారు.వారిని జియంలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి సెక్యూరిటీ కార్యాలయం లో ఏరియా సెక్యూరిటీ సిబ్బందినీ పరిచయం చేసుకోవడం జరిగింది. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పలు సెక్యూరిటీ చెక్ పోస్టులను తనిఖీ చేశారు.భద్రతా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ ఆస్తులు, సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్టోటూజియం లు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఐఇడి డిజియం బి.టి. మురళి కృష?, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, జేమేదార్ కె.సదయ్య, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బస్తీబాట

- సమస్యల పరిష్కారం కోసం నేరుగా ప్రజల వద్దకు..
- మార్నింగ్ వాక్ లో పలు డివిజన్లలో పర్యటించిన
రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్..





చర్చ,గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని పట్టణం లోని పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు.ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని సిక్కు వాడ, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని అన్నారు.డివిజన్లలో ఉన్న పలు సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి,రవికుమార్,ముస్తఫా తదితరులు ఉన్నారు.

# విటిసి లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



చర్చ: రామగిరి డిసెంబర్ 16: సింగరేణి వ్యాప్తంగా ఈనెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు.
అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు.
తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ విటిసి లో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని, గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని, బాగా చదువుకున్న వారు అంతర్గత పరీక్షలు రాసి పదోన్నతులు పొందాలన్నారు. అనంత రం తనిఖీ బృందం సంబంధిత రికార్డు లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్టోటూజియం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ తనిఖీ బృందం సభ్యులు వి.వి.మధుకర్, వి.వెంకటరాజు, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ ఎ.శ్రీనివాస్, శిక్షకులు యం.వీరన్న, నాగెల్లి సాంబయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతర్గాం సర్పంచ్ రవికుమార్ వారి అనుచులపై ప్రత్యర్థుల దాడి

- దాడికి నిరసనగా గ్రామంలో దర్నా







చర్చ,పెద్దపల్లి: అంతర్గాం మండల కేంద్రంలోని టీటీఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ వారి అనుచరులపై ప్రత్యర్థులు సోమవారం రాత్రి దాడికి పాల్పడ్డారు .రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో గ్రామం జనరల్ స్థానాన్ని కేటాయించగా ఎస్టి సామాజిక వర్గానికి చెందిన రవికుమార్ విజయం సాధించారు.గెలిచిన సందరరేగా నిన్న సాయంత్రం గ్రామస్తులను కలిసి కృతజ్ఞతలు తెలిపేందుకు వెళుతున్న క్రమంలో ప్రత్యర్థులు సర్పంచి రవికుమార్ మరియు వారి అనుచరుల పై దాడికి దిగారు. ఓటమి జీరి?ంచుకోలేక ప్రత్యర్థి తమపై అకారణంగా దాడి చేశారంటూ సర్పంచ్ రవికుమార్ తో పాటు గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు గ్రామంలో నిరసనకు దిగారు.దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు .ఈ సందరరేగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ జనరల్ స్థానంలో పోటీ చేసి విజయం సాదించిన నాపై ఓటమిని జీరి?ంచుకోలేక ప్రత్యర్థులు అకారణంగా దాడి చేశారంటూ ఆరోపించారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జాగృతి జనం బాట

- కవితక్క చేపట్టిన జనం బాట అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం.
- కవితక్క లేవనెత్తిన ఐ డి పీ ఎల్ భూముల విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.
- ప్రజలు కోరుకుంటే త్వరలోనే రాజకీయ శక్తిగా తెలంగాణ జాగృతి.
-గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షులు తెలంగాణ జాగృతి కరీంనగర్.



చర్చ,రౌ కరీంనగర్
జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క జనం బాట కార్యక్రమంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో విఫలం చెందిన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నిస్తూ. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారుఈ సందరరేగా కరీంనగర్ లో జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కవితక్క జాగృతి జనం బాటలో భాగంగా రెండు నెలలుగా పదకొండు జిల్లాలను పూర్తిచేసుకుని అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జాగృతి బలోపేతానికి ప్రజల మద్దతును, ప్రజల సూచనలను, సలహాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతా ఉంటే కొంతమంది స్వార్థపరులు కబ్జాకోరులు కవితక్క మీద ఇష్టమైన విధంగా మాట్లాడుతున్నారు అలాంటి నాయకుల తీరును కరీంనగర్ జిల్లా జాగృతి తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు.కవితక్క బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక తెలంగాణనే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే అది ఓర్వలేని జగదీశ్వర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాధవరం కృషా?రావు ల కడుపులు తరుక్కుపోయి బీసీలకు రిజర్వేషన్ వస్తే తమకు ఎక్కడ ఇబ్బంది అవుతుందో అని కక్షగట్టి ఒక ప్లాన్ ప్రకారం జిల్లాకు ఒక నాయకుడు కవితమ్మ మీద ఆరోపణలు చేస్తున్నారు.కవితక్క చేపట్టిన జనం బాటలో అత్యధికంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది గతంలో చేసే అవకాశం ఉన్న చెయ్యని ఇప్పుడు ఉన్న ప్రతిపక్షాన్ని కూడ ప్రశ్నిస్తుంది కేంద్రంలో అధికారంలో ఉండి బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చే స్థానంలో ఉండి ఇవ్వని బిజెపిని కూడ ప్రజల ముందు దోషిగా నిలబెడుతుంది. ఇవన్నీ గమనించిన తెలంగాణ ప్రజలు, బడుగు బలహీన వర్గాలు కవితక్క ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని, జాగృతి ఒక రాజకీయ వేదికగా మార్చాలని ప్రజలు కోరుకుంటారు దానికి నిదర్శనమే నిన్న సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కవితమ్మను ప్రజలు కోరడంతోనే అర్థమయిపోయింది.బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు కవితమ్మ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవ చేయాలన్నదే జనం బాటలో అనేకమంది ప్రజలు తండోపతండాలుగా కవితమ్మ వద్దకు వచ్చి తమ గోడును వెలబోసుకోవడమే ఇందుకు నిదర్శనం.అది గిట్టని నాయకులు, కుహనా మేధావులు ప్యాకేజీలు తీసుకొని కవితమ్మ మీద ఆరోపణలు చేస్తున్నారు అలాంటి వారందరికీ జాగృతి కరీంనగర్ జిల్లా పక్షాన హెచ్చరిస్తున్నాం. అనవసరంగా తమ స్థాయిని మరిచి కవితక్క మీద అసత్యపు ప్రచారం కానీ అనవసరపు విమర్శలు కానీ చేస్తే జాగృతి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు మీకు ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెబుతామని వారు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జాగృతి జిల్లా నాయకులు బూడిగ పరుశురాం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, ఆటో విభాగం జిల్లా నాయకులు కొత్తూరి రఘు, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

- జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్





చర్చ, కొత్తగూడెం క్రీడలు

డిసెంబర్ 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేట్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర సీనియర్స్ పురుషుల,మహిళల పోటీలకు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సీనియర్స్ పురుషుల,మహిళల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్,న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు.మంగళవారం జిల్లా బాక్సింగ్ కార్యాలయంలో కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సీనియర్ పురుషులు,మహిళల విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బోడా జాన్,ఆర్విన్ వసుమూర్తి,యెర్రా ధనుంజయ్ లను,ఖమ్మం జిల్లా నుండి పోట్లపువ్వు.హరిప్రియలను ఎంపిక చేయడం జరిగిందని,రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారిని ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని నోయిడా లో జరుగు 9వ ఎలైట్ జాతీయ పురుషుల,మహిళల పోటీలకు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ వారు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కోచ్ ఎస్.కే.అర్షద్ పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఓటు హక్కును వినియోగించుకుంటాం

చర్చ:- కోహెడ: మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద సంకల్ప స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంకల్ప స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ ఓటర్ల చైతన్యంలో భాగంగా ఓటర్లచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఓటు హక్కును వినియోగించుకుంటామని ఆయన తెలిపారు సర్పంచి ఎన్నికలు మూడో విడత నేడు జరుగుతున్న సందరరేగా ఓటర్ మహాశయులు శత శాతం ఓటింగ్ అయ్యేందుకు కృషి చేయాలని ఆయన కోరారు ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని ఆయన అన్నారు ప్రతి పౌరుడు స్వేఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు గత లోకసభ శాసనసభ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలో యువతకు ప్రజలకు మహిళా సంఘాలకు ఓటరు చైతన్య యాత్ర చేసినట్టు ఆయన తెలిపారు ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ప్రతినిధులు ఓటర్లు వేముల శ్రీనివాస్ రాచూరి మల్లేశం తౌటి రామచంద్రం ఖమ్మం సత్తయ్య ఎడ్ల శంకర్ మంద కిషోర్ వేల్పుల భూమయ్య చిట్యాల రాజయ్య ఎం రాజు ఎం శ్రీనివాసు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



# హ్యూమన్ రైట్స్ కమిటీ సమావేశం

చర్చ : ప్రతినిధి కుక్కునూరు, డిసెంబర్ 16:-
స్థానిక మండలం కేంద్రంగా కివ్వక కార్యాలయం లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు హైదరాబాద్ నుండి సంస్థ చైర్మన్, డాక్టర్ విజయమోహనరావు డీజీసీఈఓ చైర్మన్ హాజరు అయి ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు ను నియమిస్తూ వారికి అధికార పత్రములను అందజేసారు. ఈ సందరరేగా అయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అంటే మనిషి యొక్క ప్రాథమిక హక్కులు. ఇవి ప్రతి మనిషికి ఉండే హక్కులు అని

1. జీవించే హక్కు
2. స్వేఛగా ఉండే హక్కు
3. సమానత్వపు హక్కు
4. విచారణ హక్కు
5. వ్యక్తిగత స్వేఛ హక్కు
6. మత ప్రతిపాదన హక్కు




7. సమాచార హక్కు
8. విద్యా హక్కు
9. ఆరోగ్య హక్కు
10. పని హక్కు

ఇవి మనిషి యొక్క ప్రాథమిక హక్కులు అని,ఇవి ప్రతి ఒక్కరికి ఉండాలి అని తెలిపారు. ఇవి తప్పకుండ పాటిస్తూ
గౌరవించాలని డ్రగ్స్ వాటి వల్ల కలిగే ఫలితాలు వంటి వాటి గురించి అవగాహన సదస్సులు పాఠశాలలో, కళాశాలలో నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమలు ద్వారా జీరో క్రైమ్ నేషన్ నిర్మించాడానికి అందరు కృషి చేయాలని కోరారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా 28 స్టేట్స్ లో 15 దేశాల్లో కార్యాక్రమములు జరుగుతున్నాయని డీజీసీఈఓ, చైర్మన్ వివరించారు.ఏలూరు హ్యూమన్ రైట్స్ సభ్యులుగా చీఫ్ అడ్వైసర్ గా మంత్రి గోపాలకృష?, ప్రేసిడెంట్ గా కోలపూడి వసంత్ కుమార్, జనరల్ సెక్రెటరీ గాసుధాకర్ రావు, వైస్ ప్రసిడెంట్. బుడుగుల. తరుణ్, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ గా బుయ్యని.నాగేశ్వరావు నియామకం జరిగింది.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ










చర్చ, సత్తుపల్లి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం లోని జేవిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అధికారులు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు.మొత్తం మండలంలో 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి అందచేసేందుకు కౌంటర్ లను ఏర్పాటు చేశారు.సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలలో 116 గ్రామ పంచాయతీలలో రేపు ఎన్నికలు జరగనున్నాయి.మొత్తం 1,83,734 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం








చర్చ,పెద్దపల్లి: గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఎలిగేడు, ఓదెల, నాలుగు మండలాల్లో ఎన్నికలు జరగున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి తరలింపు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 91 గ్రామ పంచాయతీలకు గాను 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 85 గ్రామ పంచాయతీలకు నేడు ఎన్నిక జరగనుంది. మొత్తం వార్డులు 852 వార్డులకు గాను 215 ఏకగ్రీవం కాగా మిగిలిన 636 వార్డులకు ఎన్నిక జరగనుంది. 300 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా, 1797 మంది వార్డు సభ్యులుగా బరిలో ఉన్నారు. మొత్తం ఓటర్లు 1 లక్షా 44 వేల 563 మంది ఉండగా ఇందులో పురుష ఓటర్లు 70 వేల 892 మంది, మహిళా ఓటర్లు 73 వేల 669 మంది గా ఉన్నారు. పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి తరలించినట్లు ఆర్డీవో గంగయ్య తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పోలింగ్ జరగింది, మధ్యాహ్నం 2 నుండి కౌంటింగ్ మొదలుకానుంది. పోలింగ్ కేంద్రాలతో పాటు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణం పోలింగ్ జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

# సెంట్రింగ్ స్టీల్ దొంగతనాన్ని అరికట్టాలి




ఖైరతాబాద్, డిసెంబర్ 16 : భవన నిర్మాణాలు జరిగే చోట సెంట్రింగ్ స్టీలు దొంగతనాలు నగరంలో విచ్చలవిడిగా జరుగుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వాటిని అరికట్టాలని శ్రీ సిద్ధి వినాయక వెల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. యాదగిరి కోరారు. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో చైనా భారత్కు స్టీలు ఎగుమతిని నిలిపివేసిందని, ఫలితంగా 30 శాతానికి పైగా రేట్లు పెరిగాయన్నారు. ఫలితంగా అనేక మంది వ్యాపారులు తమ షాపులను మూసివేశారన్నారు.యితే భవన నిర్మాణాలు జరిగే చోట కొందరు ముఠాగా ఏర్పడి వాటి దొంగతనాలకు తెరలేపారన్నారు. ఎంతో ఖరీదైన సెంట్రింగ్ స్టీలును దొంతనం చేయడంతో పాటు మార్కెట్లో స్క్రాప్ ధరకు విక్రయిస్తున్నారని, దీంతో వాటిని విక్రయించే సంస్థలు లాభాలు లేక మూతపడుతున్నాయన్నారు.ఎక్కువ శాతం రాత్రి వేళల్లో నంబరు ప్లేట్ లేని వాహనాలపై సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని, వాటిని బోలక్పూర్ మార్కెట్లో విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు.ఓ వైపు ప్రభుత్వ ఆదాయంతో పాటు జీఎస్టీకి గండికొడుతూ, మరో వైపు విక్రయదారులను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఈ ముఠా కార్యకలాపాలపై అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్, ఉపాధక్షులు ఏఈ భాగ్యవంత్ వర్మ, డి. మునీష్, సహాయ కార్యదర్శి కె. రాజు, కోశాధికారి రమేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టం లేకపోతే చెప్పండి ఇప్పుడే రాజీనామా చేస్తా

- లూజ్ కామెంట్స్ చెయ్యొద్దు
- నందయ్య అంటే నమ్మిన బంటు
- మంత్రి అడ్లూరి సమక్షంలోనే డి. సి. సి అధ్యక్షుల హాట్ కామెంట్




**చర్చ:- బ్యూరో కరీంనగర్**
నందయ్య అంటే నమ్మిన బంటు, ఈ పదవి జీవన్ రెడ్డి పెట్టిన బిక్ష, నా వల్ల చెడ్డ పేరు వస్తే అరగంట లో రాజీనామా చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య అన్నారు. మంగళవారం జీవన్ రెడ్డి బలపరిచగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులకు స్థానిక ఓ ఫంక్షన్ హాలులో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ వేదికగానే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్యపై జీవన్ రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తో సన్నిహితంగా వుంటున్నావంటూ నిలదిశారు. మరికొందరు లూజ్ కామెంట్స్ చేయడంతో ఆవేదనకు గురైన నందయ్య ఒక్కసారిగా భరస్ట్ అయ్యారు. యువజన కాంగ్రెస్ నాయకులు నాపై నమ్మకం ఉంచాలని, ఇంకా నాకు ప్రొబేషన్ పీరియడ్ నడుస్తోంది, నా వల్ల జగిత్యాల కాంగ్రెస్‌కు లేదా జీవన్ రెడ్డికి చెడ్డ పేరు వస్తే అర్ధగంటలో రాజీనామా చేస్తా, అధ్యక్ష పదవి కోసం కక్ర్రుతి పడటం లేదు%ొా% రాజీనామా పత్రం జేబులోనే ఉంది, నా పదవి జీవన్ రెడ్డి ఇచ్చిన భిక్ష%ొా% ఆయనకు నందయ్య అంటే నమ్మిన బంటు అనే పేరు ఉంది, లూజ్ కామెంట్స్ చేయొద్దు, ఇష్టం లేకపోతే ఇదే స్టేజ్‌పై రాజీనామా చేసి వెళ్తా అన్నారు. జీవన్ రెడ్డి అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లను, ఈ పదవి ఉన్నా ఒకటే, పోయినా ఒకటేనంటూ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆవేదన తో అన్నారు. ఇదంతా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలోనే జరుగడం విశేషం.

# బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో మరికొన్ని పరిశ్రమలు సంక్రాంతి నాటికి ప్రారంభం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంప్లాయిమెంట్ హబ్ గా మారనున్న బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్






**చర్చ, ఖమ్మం** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్ గా బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ మారనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళవారం నాడు సచివాలయం లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ఫుడ్ పార్క్ పురోగతి పై సమీక్ష చేశారు.బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీ. ఎం కె.ఎస్ వై పథకంలో భాగంగా సత్తుపల్లి మండలం బుగ్గపాడు లో 2016 ఫిబ్రవరి 5 వ తేదీన ఆమోదం తెలిపారు. 60 ఎకరాల విస్తీర?ంలో ఫుడ్ పార్క్ కు నాడు మంత్రిగా ఉన్న తుమ్మల పునాదులు వేశారు.పొలం నుంచి మార్కెట్ వరకు ఉత్పత్తుల విలువ పెంచే విధంగా ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కోర్ ప్రాసెసింగ్ ఇన్రాస్ట్రక్చర్ సీపీసీ హబ్ గా ఫుడ్ పార్క్ ఏర్పాటు ఉద్దేశ్యం. ప్రాదమిక ప్రాసెసింగ్ కేంద్రాలు పీపీసీ యూ సేకరణ కేంద్రాలు సీసీ లు సీపీసీ కి మద్దతుగా ఉంటాయి.

బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో సీపీసీ రెండు పీపీసీ లు పూర్తి అయ్యాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 109 కోట్లు అందులో 99 కోట్లు ప్రాజెక్ట్ వ్యయం కాగా మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి 28 కోట్లు గ్రాంట్ ఇచ్చారు. ప్రస్తుతం 26 ఎకరాల్లో 26 ప్లాట్స్ లో పలు కంపెనీలకు ప్లాట్స్ కేటాయించారు. గొర్లాస్ గ్రీన్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇసాసీటీ ఇండస్ట్రీస్ లకు ప్లాట్స్ కేటాయించారు. తాజాగా దీపక్ నెక్స్ జెన్ ఆక్వా ప్రాజెక్ట్ కు స్థలం కేటాయించారు. 615 కోట్లు దీపక్ నెక్స్ జెన్ పెట్టుబడులు తో 3200 మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వంలో పడావు పడ్డ ఫుడ్ పార్క్ 2016 లో నాడు పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆరాటేంగా శంకుస్థాపన చేశారు.తొమ్మిది ఏళ్ళు పూర్తయినా బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలవ్వ లేదు.రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొలువు తీరాక వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల బుగ్గపాడు ఫుడ్ పార్క్ పనులు పురోగతి పై ప్రత్యేక దృష్టి సారించారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ఇప్పటికే రెండు దఫాలు సమీక్ష నిర్వహించారు. మంగళవారం జరిగిన సమావేశంలో అనుమతులు వేగవంతం చేసి, సంక్రాంతి నాటికి ఫుడ్ పార్క్ ప్రారంభం చేయాలని సంబధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

**- స్ట్రాటజిక్ లొకేషన్ లో మెగా ఫుడ్ పార్క్ రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల,**

యువత ఉపాధికల్పనకు కేరాఫ్ గా మారనున్న బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ పాలన అనుభవం కలిగిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు బాటలు వేసి తనదైన ముద్ర వేశారు. వ్యవసాయ ఉద్యాన పంటలకు సత్తుపల్లి అశ్వారావు పేట ప్రాంతాలు కేరాఫ్ గా ఉన్నాయి. దాంతో రైతాంగానికి మేలు చేసేలా పంట ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్ పెంచేలా అగ్రి బై ప్రొడక్ట్స్ పరిశ్రమల స్థాపన జరిగేలా ఫుడ్ పార్క్ కు రూపకల్పన చేసారు.

**- రోడ్డు రైల్వే పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా స్ట్రాటజిక్ లొకేషన్ గా సత్తుపల్లి బుగ్గపాడు**

మెగా ఫుడ్ పార్క్ కి నాడు మంత్రి తుమ్మల రూపకల్పన చేశారు..
150 కి.మీ పరిధిలో వ్యవసాయ, ఉద్యాన , ఆక్వా , పౌల్ట్రీ లభ్యత దృష్ట్యా బుగ్గ పాడులో వ్యూహాత్మక ప్రదేశం గా ఎంపిక చేసారు..
నేషనల్ హైవే రోడ్ నెట్ వర్క్..
నుండి 22కి.మీ
216 నుండి 40 కి.మీ
65 నుండి 104 కి.మీ

**- నాగపూర్ - విజయవాడ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి...**

**రైల్ నెట్ వర్క్...**

కొత్తగూడెం రైల్వేస్టేషన్ 49కి.మీ
ఖమ్మం రైల్వేస్టేషన్ 92 కి.మీ
కొండపల్లి రైల్వే లింక్ 95 కి.మీ
విమానాశ్రయం..
విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం 111 కి.మీ

**- హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 299 కి.మీ**

**సముద్ర నౌకాశ్రయం..**

కాకినాడ సముద్ర ఓడరేవు 184కి.మీ
మచిలీపట్నం సముద్ర ఓడరేవు 170 కి.మీ
వైజాగ్ సముద్ర ఓడరేవు 325 కి.మీ
కృష?పట్నం సముద్ర పోర్ట్ 420 కి.మీ.

కనెక్టివిటీ దృష్ట్యా స్ట్రాటజీకి లొకేషన్ లో మెగాఫుడ్ కోర్ట్ ఏర్పాటు తో ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు ఉన్న జిల్లాలలో తెలంగాణ వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని మంత్రి తుమ్మల అన్నారు.. ఈ సమీక్ష సమావేశం లో ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శశాంక , కమిషనర్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డైరెక్టర్ ఆఫ్ బిజినెస్ సుష్మ , పవన్ కుమార్ , ఫుడ్ ప్రోస్సింగ్ సొసైటీ సభ్యులు శ్రీరామ్, ఆర్లిన్ పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

- పరారీలో ప్రైవేట్ కాలేజ్ కాలేజ్ డైరెక్టర్
- మృతదేహంతో కళాశాల ఎదుట ఆందోళన




**చర్చ,కొత్తగూడెం టౌన్** అతివేగంగా విచక్షణ రహితంగా కారు నడుపుతూ వ్యక్తిని ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చుంచుపల్లి మండలంలో చోటుచేసుకుంది. కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల డైరెక్టర్ ఈ సంఘటనలకు కారకుడు అయితే రామాంజనేయ కాలనీ ప్రాంతానికి చెందిన దోమల సంగమయ్య 48





అనే దళితుడు ఈ ఘటనలో మృతి చెందాడు దీంతో కాలేజీ డైరెక్టర్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది ఈ విషయం తెలుసుకున్న బాధితులు తమకు న్యాయం చేయాలంటూ మృతదేహం తో ప్రైవేట్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ధర్నా చేసే బాధితులను ఇంటికి పంపే ప్రయత్నం చేశారు. అయినా కానీ వారు వినిపించుకోలేదు విచక్షణ రహితంగా కారు నడిపి ఢీ కొట్టి చంపిన ప్రైవేట్ కళాశాల డైరెక్టర్ ని వెంటనే అరెస్టు చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేసారు. బాధితులు పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శౌరి మహిళా నాయకురాళ్లు పాల్గొని బాధితులకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. చివరికి పోలీసులు సమస్యని రెండు రోజుల తర్వాత పరిష్కరిస్తాం ఎలక్షన్ డ్యూటీలో ఉన్నామంటూ బాధితులకు తెలిపారు. మా నాన్న చావుకి కారణమైన ప్రైవేట్ కళాశాల డైరెక్టర్ అరెస్టు చేసేవరకు మృతదేహాన్ని దానం చేయమని పోలీసు అధికారులకు తెలిపారు.

# కరీంనగర్ జిల్లాలో మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం











**చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:-** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**

మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి.

**గ్రామ పంచాయతీలు: 111**

**మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034**

ముఖ్య భద్రతాంశాలు: ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.బలగాల మోహరింపు: ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:**

మూడవదశ ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా **వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.**

**కమ్యూనికేషన్ %ఉ% నిఘా:**

సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**నిషేధాజ్ఞలు:**

శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

**పోలవరం బనకచర్ల :** ( పోలవరం నల్లమలసాగర్) ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్టికల్ 32 కింద కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వంతో పాటు సంబంధిత సంస్థలపై రిట్ పిటిషన్ వేసింది.గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు ద్వారా కేవలం 80 టీఎంసీల నీటినే కృష్ణా నదికి మళ్లించేందుకు అనుమతి ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీనికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 200 నుంచి 300 టీఎంసీల నీటిని తరలించేందుకు పోలవరం%–%బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతోందని పిటిషన్‌లో స్పష్టం చేసింది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నది నిర్వహణ మండలి, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి



అవసరమైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని తెలంగాణ ఆరోపించింది. సీడబ్ల్యూసీ ఇన్–ప్రిన్సిపల్ అనుమతి లేకపోయినా డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడ ట్ట విరుద్ధమని పిటిషన్‌లో వివరించి ంది.ఈ ప్రాజెక్టు అమలైతే తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల నుంచి రావాల్సిన నీటి వాటా తీవ్రంగా తగ్గిపోతుందని.. దాంతో సాగు, తాగునీటి అవసరాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర ప్రజల మౌలిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని పేర్కొంది. అనుమతులు లేకుండా చేపడుతున్న డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, పోలవరం%–%బనకచర్ల (పోలవరం%–%నల్లమలసాగర్) ప్రాజెక్టుపై స్టే విధించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.

# పోలీసుల అదుపులో మావోయిస్టు అధినేత



**ఆదిలాబాద్, డిసెంబర్ 16:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కనట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. (మంగళవారం) ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం.అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఐదవ రోజుకు ప్రభాకర్ రావు కస్టడీ నిజాలు బయటకు వచ్చేనా?

**హైదరాబాద్, డిసెంబర్ 16:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ఐదవ రోజు ప్రారంభమైంది. గత నాలుగు రోజులుగా ప్రభాకర్ రావును సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే సిట్‌కు ప్రభాకర్ సహకరించనట్లు తెలుస్తోంది. సిట్ అడుగుతుగున్న ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ మౌనంగా ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను ముందు ఉంచి మరీ ప్రభాకర్ రావును సిట్ విచారిస్తోంది. ఐక్లౌడ్, జీమెయిల్ ఖాతాలపైనా ఆరా తీస్తోంది.అయితే.. సిట్ విచారణకు ప్రభాకర్ రావు సహకరించకపోగా.. చేసిన తప్పులను తన ఉన్నతాధికారులపై నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. నాలుగు రోజుల విచారణలో ఎలాంటి పురోగతి కనిపించలేదని తెలుస్తోంది. పలు



డిజిటల్ ఆధారాలు ముందు ఉంచి విచారిస్తున్నా కూడా ప్రభాకర్ రావు నుంచి మౌనమే సమాధానంగా నిలిచింది. ఐక్లౌడ్, జీమెయిల్ ఖాతాల వివరాలపై ప్రభాకర్ రావు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్టు సమచారం.ఐ క్లౌడ్ ఖాతాతో అమెరికాలో లాగిన్ చేసినట్లు గుర్తించిన సిట్.. అక్కడ ఎందుకు లాగిన్ అయ్యారనే దానిపై వివరాలు రాబడుతోంది. అమెరికాలో లాగిన్ అయిన డివైస్‌ను అక్కడే ఎందుకు వదిలేసి వచ్చారన్న దానిపై ప్రభాకర్ రావు నోరు మెదపని పరిస్థితి. మరోవైపు ఎల్లుండితో ప్రభాకర్ కస్టడీ విచారణ ముగియనుంది. దీంతో ఈ రెండు రోజుల్లో ప్రభాకర్ రావు నుంచి సిట్ అధికారులు ఎలాంటి సమాచారాన్ని రాబడుతారో చూడాలి.

# భూముల ఆక్రమణపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు16 :** ఐడీపీఎల్ భూముల ఆక్రమణలపై ఇటీవల లో ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనం మేరకు తెలంగాణ సర్కార్ స్పందించి ంది. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రూ.4 వేల కోట్ల విలువైన భూములపై విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే కూకట్‌పల్లి సర్వే నంబర్ 376లో ఏం జరిగిందో తేల్చనున్నారు విజిలెన్స్ అధికారులు. ఆ రిపోర్ట్ ఆధారంగా



తదుపరి చర్యలు చేపట్టనుంది ప్రభుత్వం.విచారణను స్వాగతిస్తున్నాం: కృష్ణారావుఈ విషయమై హైదరాబాద్ వేదికగా (మంగళవారం) కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణను స్వాగతిస్తున్నామన్నారు. ఈ విషయమై గతంలో తానే విచారణను కోరానని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఆయన.. దమ్ముంటే ఆరోపణలు నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.ఈ విషయమై గత 20 ఏళ్లుగా తనపై ఆరోపణలు చేస్తున్నారని కృష్ణారావు అన్నారు. తాజా విచారణతో దీనిపై ఓ స్పష్టత వస్తుందని తెలిపారు. ఐడీపీఎల్ భూములపై సీబీఐ అధికారులతో దర్యాప్తు చేపట్టడం సహా.. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని తానే కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని చెప్పారాయన.గాజుల రామారంలోని సర్వే నంబర్ 307లో పేదల ఇళ్లు కూల్చారని.. కానీ, శేరిలింగంపల్లిలో కబ్జా చేసిన స్థలాన్ని మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కృష్ణారావు.

# పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

**పోలవరం :**బనకచర్ల ( పోలవరం నల్లమలసాగర్) ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్టికల్ 32 కింద కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వంతో పాటు సంబంధిత సంస్థలపై రిట్ పిటిషన్ వేసింది.గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పు ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు ద్వారా కేవలం 80 టీఎంసీల నీటినే కృష్ణా నదికి మళ్లించేందుకు అనుమతి ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీనికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 200 నుంచి 300 టీఎంసీల నీటిని తరలించేందుకు పోలవరం%–%బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతోందని పిటిషన్‌లో స్పష్టం చేసింది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నది నిర్వహణ మండలి, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి



అవసరమైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని తెలంగాణ ఆరోపించింది. సీడబ్ల్యూసీ ఇన్–ప్రిన్సిపల్ అనుమతి లేకపోయినా డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడ ట్ట విరుద్ధమని పిటిషన్‌లో వివరించింది.ఈ ప్రాజెక్టు అమలైతే తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల నుంచి రావాల్సిన నీటి వాటా తీవ్రంగా తగ్గిపోతుందని.. దాంతో సాగు, తాగునీటి అవసరాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర ప్రజల మౌలిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని పేర్కొంది. అనుమతులు లేకుండా చేపడుతున్న డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, పోలవరం%–%బనకచర్ల (పోలవరం నల్లమలసాగర్) ప్రాజెక్టుపై స్టే విధించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.

# తల్లిదండ్రులను పట్టించుకోని వారికి సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్

**హైదరాబాద్:** సీపీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సజ్జనార్ దూకుడుగా ముందుకు సాగుతున్నారు. పలు అంశాల్లో ఆయన స్టైల్లో స్పందిస్తున్నారు. డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి వాటిపై కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఇక కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి ఆకస్మిక గస్తీ నిర్వహించి, రౌడీ షీటర్లకు ఊహించని షాక్ ఇచ్చారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ మరో అంశంపై స్పందిస్తూ కీలక హెచ్చరికలు జారీ చేశారు.ఇప్పటి వరకు బెట్టింగ్ యాప్స్, డ్రగ్స్ వంటి వాటిపై స్పందించిన సజ్జనార్.. తాజాగా బిడ్డల నిరాదరణకు గురైన తల్లిదండ్రుల సంక్షేమంపై దృష్టి సారించారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాగోగులు చూసుకోకుండా వారిని రోడ్డుపై వదిలేసి చేతులు దులుపుకునే వారికి సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అలాంటి వారిని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ఒక వీడియో పోస్ట్ చేశారు. ఇది వృద్ధులకు భరోసా.. వారిని నిరాదరణకు గురి చేసే పిల్లలకు హెచ్చరిక అంటున్నారు.దీనిలో సజ్జనార్.. మాట్లాడుతూ.. 'నిత్యం ఎంతోమంది బాధితులు తమ కష్టనష్టాలను చెప్పుకోవడానికి నా దగ్గరకు వస్తుంటారు. గతంలో



టీజీఎస్‌ఆర్టీసీ, సైబరాబాద్ సహా వివిధ జిల్లాల్లో పనిచేసిన అనుభవంలోనూ.. ప్రస్తుతం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తోన్న నన్ను తీవ్రంగా కలచివేస్తున్న వాస్తవం ఒక్కటే. అదే వృద్ధాప్యంలో, అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులను సొంత బిడ్డలే అనాథలుగా వదిలేయడం అనేకసార్లు చూశాను. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అన్నారు.'తల్లిదండ్రుల బాగోగులు చూడటం బిడ్డల కనీస ధర్మం. ఇది వారి హక్కు. దీనిపై ఎలాంటి చర్చలు అవసరం లేదు. ఈ విషయంలో ఎలాంటి సాకులకు, సమర్థనలు పని చేయవు. తల్లిదండ్రులను పట్టించుకోని వారు ఒక్క విషయం గుర్తుం చుకోండి.. ఈ రోజు మీ తల్లిదండ్రుల పట్ల మీరు ప్రవర్తించే తీరే.. మీ పిల్లలకు పాఠం అవుతుంది. నేడు మీరు మీ పిల్లలకు ఏం నేర్పుతారో.. రేపు మీ వృద్ధాప్యంలో మీరు అదే అనుభవి స్తారు' అని చెప్పుకొచ్చారు.'ఇకపై వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహిం చినా, హింసించినా ఉపేక్షించేది లేదు. కన్నవారిని రోడ్డున వదిలేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. ఈ నిర్ణయ ంతో.. దిక్కుతోచని స్థితిలో, తమ గోడు పట్టించుకోవడం లేదని కుమిలిపోతున్న ప్రతి వృద్ధుడికి, ప్రతి తల్లిదండ్రులకి పోలీసుశాఖ అండగా ఉంటుంది. మీరు ఒంటరి వారు కాదు. మీ ఆత్మగౌరవం, భద్రత, శ్రేయస్సు మాకు అత్యంత ముఖ్యం. బాధితులు నిర్భయంగా నేరుగా సంప్రదించవచ్చు' అని తెలిపారు.

# దారుణం కన్న బిడ్డను బిల్డింగ్ పై నుంచి పడేసిన తల్లి

**హైదరాబాద్, డిసెంబర్ 16:** తల్లి ప్రేమకు మించింది మరొకటి ఉండదంటారు. ఎంతటి కష్టమొచ్చినా తాను పస్తులుండైనా కన్న బిడ్డలను ఆకలితీర్చుతుంది కన్న తల్లి. నవమాసాలు మోసి కన్న బిడ్డ కోసం దేన్నైనా ఎదురిస్తుంది. బిడ్డలకు కష్టమొస్తే తనకు వచ్చినట్లు బాధపడుతుంది తల్లి. కానీ కొంత మంది తల్లులు మాత్రం మాతృత్వానికే మాయని మచ్చను తీసుకొస్తున్నారు.




వివాహేతర సంబంధాలు, ఇతర కారణాలతో కన్న బిడ్డల పట్ల కర్కషంగా ప్రవర్తిస్తున్నారు. ముక్కుపచ్చలారని చిన్నారుల పట్ల కన్న మమకారం మరిచి వ్యవహరిస్తుంటారు. ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. కడుపున పుట్టిన బిడ్డ పట్ల ఓ కన్నతల్లి కర్కషంగా ప్రవర్తించి.. చిన్నారి ప్రాణాలను బలితీసుకుంది. వివరాల్లోకి వెళితే.నగరంలోని మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంతపురి కాలనీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కన్నకూతురిపై తల్లీ దాష్టీకం వెలుగులోకి వచ్చింది. ఏడు సంవత్సరాల చిన్నారి షారోని మేరిని కన్నతల్లి మోనాలిసా మూడో అంతస్తు బిల్డింగ్‌పై నుంచి కిందకు పడేసింది. దీంతో చిన్నారి తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికులు షారోనిని హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు విడిచింది.ఈ ఘటనపై మల్కాజ్‌గిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు కన్నబిడ్డను భవనంపై నుంచి పడేయడానికి గల కారణాలు ఏంటి అనే దానిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఏది కన్న బిడ్డను తల్లి ఇలా కర్కషంగా భవనంపై నుంచి పడేయడం స్థానికంగా సంచలనం రేపింది.

# వార్డుల డీ లిమిటేషన్‌పై జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ చర్చ

**హైదరాబాద్, డిసెంబరు16**మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్‌ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. డివిజన్ల డీలిమిటేషన్ ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను అధికారులు సభలో ప్రవేశపెట్టారు. డివిజన్ల విభజనపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్ల విభజన ఏ ప్రాతిపదికన చేశారో తెలియట్లేదని అసహనం వ్యక్తం చేశారు.జీహెచ్‌ఎంసీ కమిషనర్ వివరణ : జీహెచ్‌ఎంసీ వార్డుల సంఖ్యను ప్రభుత్వం 300కు పెంచిందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ తెలిపారు. వార్డుల సంఖ్య పెంపుపై ప్రిలిమినరీ నోటిఫికేషన్ సిద్ధం చేశామని చెప్పారు. సరిహద్దులు, తదితర వివరాలు జీవో 266లో పొందుపర్చామన్నారు. జీహెచ్‌ఎంసీ వార్డుల పెంపుపై అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. వార్డుల పెంపుపై అభ్యంతరాల స్వీకరణ రేపటితో ముగుస్తుందని పేర్కొన్నారు. వార్డుల పునర్విభనపై కొందరు అభ్యంతరాలు లేవనెత్తుతున్నారని వివరించారు.జీవో 570 రూల్ 4 ప్రకారం సహజ సరిహద్దుల ప్రకారం పునర్విభజన చేస్తున్నామని వెల్లడించారు. నాలాలు,




మేజర్ రోడ్లు, ల్యాండ్‌మార్కులు, రైల్వేలైన్ల మేరకు పునర్విభజన ఉంటుందన్నారు. పాత రికార్డుల్లోని సర్వే నంబర్ల ప్రకారం వార్డుల పునర్విభజన చేస్తున్నామని చెప్పారు. ఏ వార్డును కూడా అసెంబ్లీ పరిధి నుంచి మార్చట్లేదని జీహెచ్‌ఎంసీ కమిషనర్ సమావేశంలో పేర్కొన్నారు.బీజేపీ కార్పొరేటర్ల ఆందోళన : డివిజన్ల పునర్విభజనకు వ్యతిరేకంగా జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద బీజేపీ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకొని నిరసన చేపట్టారు. తమను సంప్రదించకుండా డివిజన్ల పెంచుతున్నారని ఆందోళన చేపట్టారు. ఎంఐఎంకు అనుకూలంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పునర్విభజన చేపట్టాయని ఆరోపణలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఆ 3 పార్టీలు ఏకమయ్యాయని తెలిపారు..

# టెర్రరిస్ట్ సాజిద్‌కు హైదరాబాద్ లింక్స్

**హైదరాబాద్:** బౌండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాల్పులకు తెగబడ్డ ఉగ్రవాది సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లుగా ఆస్ట్రేలియా పోలీసులు గుర్తించారు. అతని దగ్గర హైదరాబాద్ పాస్‌పోర్టు లభ్యమైంది. ఈ నేపథ్యంలో సాజిద్ అక్రమ్ గురించి కీలక విషయాలను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.సాజిద్ అక్రమ్



హైదరాబాద్‌లోనే బీకామ్ పూర్తి చేశాడని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. స్టూడెంట్ వీసాపై 1998 నవంబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్లాడని పేర్కొన్నారు. అక్కడే యూరప్‌లోని ఇటలీకి చెందిన వెనీరా గ్రాసోను వివాహం చేసుకున్నాడని పేర్కొన్నారు. వారికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారని చెప్పారు. ఆస్ట్రేలియా వెళ్లిన తర్వాత 2001లో తన వీసాను పార్టనర్ వీసాగా మార్చుకున్నాడు.. 2002లో రెసిడెంట్ వీసాను పొందినట్లు తెలిసింది. ఇప్పటికీ సాజిద్ ఇండియన్ పాస్‌పోర్టు కలిగి ఉన్నాడని.. అతని పిల్లలు మాత్రం ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు.

# టీటీడీ పరకామణి కేసు హైకోర్టు కీలక ఆదేశాలు




**అమరావతి, డిసెంబరు16 :** టీటీడీ పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్‌లో (మంగళవారం) విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. అనంతరం ఈకేసుపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది ఏపీ హైకోర్టు.కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురైతే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపింది. పరకామణిలో కానుకలు లెక్కింపు ప్రక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి, యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీకి సూచించింది. ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని తేల్చిచెప్పింది.కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం సబబు కాదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు హైకోర్టు పలు సూచనలు చేసింది.

## టీటీడీ పాలక మండలి సమావేశం




**తిరుపతి, డిసెంబర్ 16:** దేశంలోనీ అన్ని ఆలయాలకు టీటీడీ నుంచి ధ్వజస్థంభాలు ఇవ్వడానికి 100 ఎకరాల్లో ఉద్యానవణం ఏర్పాటు చేయాలని టీటీడీ పాలక మండలి సమావేశంలో నిర?యించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన (మంగళవారం) జరిగిన సమావేశంలో పలు కీలక నిర?యాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర?యాలను టీటీడీ చైర్మన్ మీడియా సమావేశంలో వివరించారు. పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముంబాయిలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడతామని.. అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ షిప్‌లో వసతి సదుపాయంతో పాటు అన్నప్రసాద సముదాయం, ఇతర వసతులు భక్తులకు కల్పిస్తామని అన్నారు. కాటేజ్ డోనార్ స్కీంలో మార్పులకు ఆమోదం తెలిపామన్నారు. పద్మావతి కాలేజీలో అదనంగా 270 సీట్లు పెంచుతూ నిర?యం తీసుకున్నామని.. . టీటీడీలోని నాలుగు కేటగిరిలలోని 60 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతిలోని పలు రోడ్ల అభివ ృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు.శ్రీవారి పోటులో 18 సూపర్‌వైజ్ పోస్టుల భర్తీకీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామన్నారు. తిరుమల్లోని వీధులకు పేర్లు పెట్టేందుకు కమిటీ నియామకం జరిగిందన్నారు. టీటీడీలోని కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లోని 62 మంది పరిచారక, అర్చకులు జీతాలు పెంచుతూ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఓ సన్నిధి గొల్ల నియమానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాలిబాటలో అనుభవమున్న 18 మంది అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## రుషికొండ ప్యాలెస్‌పై సబ్ కమిటీ కీలక నిరణయం



**అమరావతి, డిసెంబర్ 16:** రుషి కొండ గత సీఎం తన నివాసం కోసం ఏర్పాటు చేసుకున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రిషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో (మంగళవారం) భేటీ అయ్యింది. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. రుషికొండ ప్యాలెస్ మెయింటెనెన్స్ కోసం ప్రతి నెల రూ.25 నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతోందని మంత్రి పయ్యావుల అన్నారు. ఇప్పటికే టాటాతో పాటు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని.. వాళ్లకు ఎలా వినియోగంలోకి వస్తుంది అన్న దానిపై చర్చిస్తున్నట్లు చెప్పారు. హెూటల్ కోసం కొందరు ముందుకు వచ్చారన్నారు. రుషికొండ పేరుతో ఎంత ప్రజా ధనం వ ృథా చేశారో.. దానిపై ప్రజల నిరసన ఎలా వచ్చిందో చూశామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. టూరిజంకు ఆదాయం వచ్చేలా చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇప్పటికే కొందరు ముందుకు వచ్చారన్నారు. వాళ్లకు ఎలా వయబుల్ అవుతాయో చూడాలని తెలిపారు. మరోసారి చర్చించి రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ముందుకు వెళతామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.సచివాలయంలో జరిగిన భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.60 లక్షలు విరాళం



**తిరుమల :** టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం రూ.60 లక్షలు విరాళంగా అందింది. బెంగుళూరుకు చెందిన కె.యన్. నయన, వి.ప్రభా, రాజేష్, కె.యన్.రాజేష్, గుంటూరుకు చెందిన దేవరశెట్టి రితీష్, దేవరశెట్టి సత్యనారాయణలు వేర్వేరుగా రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు.ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. ఈ సందరరేగా దాతలను చైర్మన్ అభినందించారు.

# పీపీపీ విధానంపై వైసీపీది అసత్య ప్రచారం



**బాపట్ల జిల్లా, డిసెంబరు16 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. (మంగళవారం) రేపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రేపల్లెలో 41 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు మంత్రి అనగాని సత్యప్రసాద్. జగన్ హయాంలో పీపీపీ విధానంలో అయితే మెడికల్ కాలేజీల నిర్మాణానికి 25 ఏళ్లు పట్టేదని విమర్శించారు. కానీ వైసీపీ నేతలు వంద సంతకాల పేరుతో సిగ్గు లేకుండా తమ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్‌కు అసలు రుషికొండపై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పులివెందులలో కూడా మెడికల్ కాలేజీ నిర్మించలేకపోయిన అసమర్థుడు జగన్ అని ఎద్దేవా చేశారు మంత్రి అనగాని సత్య ప్రసాద్.జగన్ ఐదేళ్ల పాలనలో రూ.500 కోట్లు ఖర్చు పెట్టి ఐదు మెడికల్ కాలేజీలు కూడా కట్టలేకపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేపల్లె నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద రూ.10 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పీపీపీ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా హర్షించిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో పీపీపీ విధానంలో రెండేళ్లలోనే మెడికల్ కాలేజీల తెలిపారు. అదనంగా ఉచిత, ఎన్ఆ ర్ఐ సీట్లు పెరుగుతున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# సీఎం ఆలోచనల నుంచి పుట్టిందే ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ: కేంద్రమంత్రి



**విశాఖపట్నం, డిసెంబర్ 16:** విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు.సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పుకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు.ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగప దుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సంజీవని ప్రాజెక్టుతో డిజిటల్ హెల్త్ రికార్డులు



**అమరావతి, డిసెంబర్ 16:** వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. (మంగళవారం) సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ఫైనాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు.రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు.సామర్థ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఎఐజీ చైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవియేషన్ ఎడ్యు సిటీ జీఎంఆర్ మాన్సాస్ ట్రస్ట్ మధ్య ఒప్పందం



**విశాఖపట్నం, డిసెంబర్ 16:** ఎడ్యు సిటీ కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 136.33 ఎకరాల భూమిని ఇచ్చిన పూసపాటి కుటుంబానికి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నాడు జీఎంఆర్ - మాన్సాస్ ట్రస్ట్ మధ్య ఏవియేషన్ ఎడ్యు సిటీకి సంబంధించి ఒప్పంద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రసంగిస్తూ కీలక కామెంట్స్ చేశారు. రాష్ట్ర విభజనతో చాలా నష్టపోయామన్నారు. కానీ, సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షతతో ఇప్పుడు మన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ఐటీ కంపెనీలన్నీ భీమిలికి క్యూ కట్టాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. జీఎంఆర్.. ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ అని.. ప్రపంచంలో గొప్ప పారిశ్రామిక వేత్తగా ఆయన ఎదిగారని కొనియాడారు. హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును జీఎంఆర్ కట్టారన్నారు. ప్రపంచంలో సివిల్ ఏవియేషన్‌లో తెలుగువారు 25 శాతం ఉండాలనేదే తమ ఆశగా పేర్కొన్నారు మంత్రి లోకేష్. ఈ కారణంగానే. విజయనగరంలోని మాన్సాస్ ట్రస్ట్ కూడా భూమిని ఉచితంగా ఇచ్చిందన్నారాయన. ఇక్కడే ఎడ్యుసిటీని ఏర్పాటు చేయాలని మాన్సాస్ ట్రస్ట్ వారు కోరారని.. కనీసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 136.33 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో భూములు ఇచ్చిన పూసపాటి కుటుంబానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు మంత్రి లోకేష్. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నామన్నారు. ఏవియేషన్ నిర్మాణ భాగాల క్లస్టర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చైనా క్లస్టర్స్ బేస్‌గా వెళ్తోందని.. సక్సెస్ సాధించిందని పేర్కొన్నారు. అదే విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేశామన్నారు మంత్రి లోకేష్. ఒక్క రూపాయికి భూములు ఇస్తున్నామన్నారు. అందుకే.. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద సంస్థలు విశాఖకు వస్తున్నాయని వివరించారు మంత్రి.ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్తామని మంత్రి లోకేష్ తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశామన్నారు. మాక్ అసెంబ్లీ, మినీ రాజ్యాంగం కాన్సెప్ట్‌ను ఆయనకు చూపించామన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈ కాన్సెప్ట్ తీసుకుంటామని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. మిస్టైల్ లాంటి యువ నాయకత్వానికి.. జీపీఎస్ లాంటి పెద్దలు సూచనలు ఇస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధితో పాటు.. మౌలిక వస్తువుల మీద ప్రధానంగా దృష్టి పెడుతున్నామని, సీనియర్ రాజకీయ నాయకులు మార్గనిర్దేశం ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్టు ఒప్పందం.మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో జీఎంఆర్, మాన్సాస్ ట్రస్ట్ మధ్య ఎడ్యుసిటీ ప్రాజెక్టు ఒప్పందం జరిగింది. మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ ఛైర్మన్ జి.బి.వి రాజులు ఈ ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా విజయనగరం జిల్లా భోగాపురంలో ఎడ్యు సిటీ ప్రాజెక్టు అభివృద్ధి చేయనున్నారు. భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ప్రాజెక్టుతో దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

# వైసీపీ కోటి సంతకాల సేకరణ నాటకం



**అమరావతి, డిసెంబర్16:** రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర?యించింది. ఈ నిర?యాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసిందిదీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయవాడలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో.. ఎక్కువ మందికి వైద్య విద్య అందించాలంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు.వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటకమంతా ఒక బూటకమని అభివరి?ంచారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి. ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ పీపీపీ విధానం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. ఒక్కో మెడికల్ కాలేజీలో 250 యూజీ సీట్లు పెంచుకునే ఉందని తన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు.మెడికల్ కాలేజీల నిర్మాణంపై హైకోర్టు సమర్థించినా ప్రతిపక్ష నేతల్లో మార్పు కనిపించక పోవడం దురద ృష్టకరమని చెప్పారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఎక్కడైనా చర్చకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైసీపీ నేతలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ విసిరారు.రూ. 8,400 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారని వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు.

# పహల్గాం ఉగ్రదాడి కేసు ఛార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

**జమ్ముకశ్మీర్ :** పహల్గాం ఉగ్రదాడిలో జాతీయ దర్యాప్తు సంస్థ– జమ్ముకశ్మీర్ లోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఉగ్రవాద సంస్థలు లష్కరే తోయిబా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సహా ఏడుగురిని నిందితులుగా పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడికి లష్కరే తొయిబా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌లు ప్రణాళిక చేసి అమలు చేశాయని ఛార్జిషీట్‌లో వెల్లడించింది. పాకిస్థాన్ హ్యాండ్లర్ సాజిద్ జాట్‌ను నిందితుడిగా చేర్చింది. ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు, వాటి సాక్ష్యాలను వివరిస్తూ ఎన్?ఐఏ 1597 పేజీల అభియోగ పత్రంతో ఛార్జిషీట్‌ను రూపొందించింది.పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ), దాని అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఈ దాడికి కుట్రపన్ని, అమలు చేసినట్లు ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. పాక్‌కు చెందిన సాజిద్ జాట్ అనే హ్యాండ్లర్ పేరును చేర్చింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఫైజల్ జాట్ ఎలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ ఎలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్ఘానీలు మృతి చెందినట్లు పేర్కొంది. ఈ ఏడాది జులై 29న జరిపిన 'ఆపరేషన్ మహాదేవ్'లో శ్రీనగర్ సమీపంలోని దచీగామ్‌లో హతమైనట్లు పేర్కొంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పర్వైజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ జోథర్‌ల పేర్లను పొందుపర్చింది. దాదాపు ఎనిమిది నెలల పాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఏ ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించింది.




ఈ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరుల వివరాలను పర్వేజ్, బషీర్ అహ్మద్‌లు వెల్లడించారని ఎన్ఐఏ తెలిపింది. ముగ్గురు ముష్కరులు పాకిస్థాన్‌కు చెందిన పౌరులని వారికి నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తొయిబాతో సంబంధాలున్నాయని ఛార్జిషీట్‌లో పేర్కొంది. దాడి జరిగిన తర్వాత దాదాపు 8 నెలల పాటు సమగ్ర దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఏ, ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించింది.అసలేం జరిగిదంటే? అయితే ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్ పహల్గాంలోని పర్యాటక ప్రాంతం బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులతో కలిసి సేదతీరుతున్న పర్యాటకులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. అతి దారుణంగా 26 మంది ప్రాణాలు తీశారు. హిందువులను లక్ష్యంగా ఈ దాడి జరిగింది. మృతుల్లో కొత్తగా పెళ్లైన యువకులు సైతం ఉన్నారు. ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు సైతం ఖండించాయి. దీనికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించి ంది. భారత జాతీయ దర్యాప్తు సంస్థ టీఆర్ఎఫ్ అధిపతి షేక్ సజ్జాద్ గుల్‌ను దాడికి సూత్రధారిగా గుర్తించింది. ఇక ఈ ఘటన కు ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూరు చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత త్రివిధ దళాలు దాడులు చేపట్టింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అంతేకాకుండా పాక్?కు జీవనాధారమైన సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇండియాలో ఉన్న పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపించేది. దీంతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థిలు ఏర్పడ్డాయి. చివరికి పాక్ దిగివచ్చింది. ఇరు దేశాల డీఎంఓ చర్చలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. దాడికి బాధ్యత వహించింది, కానీ తరువాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వెనక్కి తగ్గింది.

# కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం అసలేం జరిగిందంటే

**బ్రెజిల్ :** ప్రస్తుతం బ్రెజిల్‌ను తీవ్ర తుఫాను అతలాకుతలం చేస్తోంది. ముఖ్యంగా బ్రెజిల్ దక్షిణ భాగాన్ని భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులు వణికిస్తున్నాయి. ఈదురు గాలుల కారణంగా అనేక చెట్లు, విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. ఈ గాలుల ధాటికి స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం చూస్తుండగానే కుప్పకూలిపోయింది. అదేంటి.. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం ఉండేది అమెరికాలో కదా అనుకుంటున్నారా? అవును.. బ్రెజిల్‌లో స్టాట్యూ ఆఫ్ లిబర్టీకి ప్రతిరూపం లాంటి నిర్మాణం ఉంది అగానే గువైబా నగరంలో హావన్ మెగాస్టోర్ బయట ఏర్పాటు చేసిన 24 మీటర్ల ఎత్తైన స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం కుప్పకూలిపోయిన ఘటన సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయింది. బలమైన గాలుల కారణంగా విగ్రహం మొదట కాస్త వంగినట్లు కనిపించింది. కాసేపటికే అది పూర్తిగా కూలిపోయింది. ఈ విగ్రహాన్ని 2020లో ఓ ప్రైవేట్ రిటైల్ స్టోర్ బయట ఏర్పాటు చేశారు. 24 మీటర్ల విగ్రహాన్ని 11 మీటర్ల ఎత్తైన కాంక్రీట్ బేస్‌పై అమర్చారు. అది తాజాగా కూలిపోయింది .ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది . చాలా మంది అది అమెరికాలోని ప్రఖ్యాత స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం అనే అనుకుంటున్నారు. కాగా, తుఫాన్ కారంణంగా దక్షిణ బ్రెజిల్‌లో 90 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నట్టు బ్రెజిల్ పౌర రక్షణ సంస్థ అధికారులు ప్రకటించారు. అప్రతమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు.



# పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయొచ్చు : 'వీబి జీ రామ్ జీ'పై ప్రియాంక గాంధీ

**న్యూ ఢిల్లీ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం రద్దుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయవచ్చన్న అనుమానం వ్యక్తం చేశారు. హామీ చట్టాన్ని రద్దు చేస్తూ ఆ స్థానంలో కేంద్రం కొత్తగా వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ బిల్లు– 2025ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ బిల్లును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్?సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వ చర్యను విపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపా లని డిమాండ్ చేశారు.లోక్‌సభ నుంచి వాకౌట్ చేసి పార్లమెంట్ ప్రాంగణంలో విపక్షాలు నిరసనలు వ్యక్తం చేశాయి. మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అభ్యంతరం తెలుపుతూ, నూతన బిల్లు ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తుందని వ్యాఖ్యానించారు. వెంటనే దీనిని




ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.'ప్రభుత్వం పేర్లు మార్చడంలో నిమగ్నమై ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఇది అనవసంమైన ఖర్చుకు దారితీస్తుంది. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టారు. ఆయన జాతిపిత. ఇప్పుడు పేరును మార్చడం లేదా దానిని తొలగించడం ఆయనను అగౌరవపర చడమే అవుతంది. ఎంజీనరేగాను ఆమోదించేటప్పుడు ఒక్క జాతీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించలేదు. ఇది అందరి సమ్మతి తో రూపొం దించింది. అలాగే ఉపాధిని 100 నుంచి 125 రోజుల కు పెంచుతా ని ప్రతిపాదన కూడా తప్పుదారి పట్టించేది. పైకి చూస్తే వారు పనిదినాలను పెంచుతున్నట్లు కనిపిస్తోంది. కానీ జాగ్రత్తగా ఈ పథకం ముగిసిపోవచ్చు' అని ప్రియాంక గాంధీ ఆరోపించారు.

# గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం కేసు లూథ్రా బ్రదర్స్ అరెస్ట్



**గోవా డిసెంబర్ 16:** గోవాలోని అర్పోరా ప్రాంతంలో డిసెంబర్ 6న జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 25 మంది మరణించిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్ యజమానులు సౌరభ్, గౌరవ్ లూథ్రా సోదరులను థాయ్‌లాండ్ పోలీసులు అదుపులోకి తీసుకుని, డిసెంబర్ 16న భారత్‌కు డిపోర్ట్ చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే థాయ్‌లాండ్‌లోని పుకెట్‌కు పారిపోయిన లూథ్రా సోదరులను ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు ఆధారంగా థాయ్ అధికారులు అరెస్ట్ చేశారు. భారత పాస్‌పోర్టులను రద్దు చేసిన తర్వాత డిపోర్టేషన్ ప్రక్రియ వేగవంతమైంది.బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి చేరుకున్న వారిని గోవా పోలీసులు అదుపులోకి తీసుకుని, ఇవాళ పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ నుంచి ట్రాన్సిట్ రిమాండ్ తీసుకుని గోవాకు తరలించే అవకాశం ఉంది.ప్రమాదానికి కారణం క్లబ్‌లో జరిగిన ఫైర్ షో సమయంలో ఫైర్‌వర్క్స్ వల్ల మంటలు వ్యాపించడమే అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ఎమర్జెన్సీ ఎగ్జిట్లు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది. మ ృతుల్లో ఐదుగురు పర్యాటకులు కాగా, మిగతావారు స్టాఫ్ సభ్యులు. మాజిస్టీ రియల్ ఎంక్వైరీ ప్రకటించింది.ఇప్పటికే క్లబ్ మేనేజర్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. లూథ్రా సోదరులపై కల్పబుల్ హోమిసైడ్, నిర్లక్ష్యం నిబంధనల కింద కేసు నమోదైంది. దర్యాప్తు కొనసాగుతోంది.

# దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం: ఎంపీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివరి?ంచారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ – జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ %--% బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును



చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు.ఈ పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100% నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.


# మెస్సీ కార్యక్రమంలో గందరగోళం బెంగాల్ క్రీడాశాఖ మంత్రి రాజీనామా



**కోల్‌కతా :** అర్జెంటీనా ఫుట్ బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ ఇటీవల భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. మొదట అతడు కోల్‌కతా చేరుకున్నాడు. అయితే కోల్‌కతాలో మెస్సీ కార్యక్రమం గందరగోళంగా మారింది. సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రేక్షకులు, మెస్సీ అభిమానులు విధ్వంసానికి దిగారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా నిలిచిపోయింది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యల చేపట్టారు ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బెంగాల్ క్రీడాశాఖ మంత్రి అరూప్ బిస్వాస్ తాజాగా రాజీనామా చేశారు. వెంటనే ఆయన రాజీనామాను సీఎం మమత బెనర్జీ ఆమోదించారు. 13వ తేదీన జరిగిన ఘటనపై విచారణ కోసం ఇప్పటికే బెంగాల్ ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఘటన జరిగిన రోజునే క్రీడాకారులకు మమత క్షమాపణలు చెప్పారు. ఈవెంట్ ఏర్పాటు చేసిన ఆర్గనైజర్లను బెంగాల్ పోలీసులు అరెస్టు చేశార.అలాగే మెస్సీ కార్యక్రమంలో గందరగోళం, విధ్వంసంపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డీజీపీ రాజీవ్ కుమార్, బిధన్ నగర్ సీపీ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. కార్యక్రమం జరిగిన రోజున తన విధులు, బాధ్యతలలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు డీసీపీ అనీష్ సర్కార్‌పై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు ప్రారంభించింది.

# దిల్లీ ఆగ్రా హైవేపై 7 బస్సులు, 3 కార్లు ఢీ నలుగురు మృతి- 25మందికి గాయాలు

**ఉత్తర్‌ప్రదేశ్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున మధురలోని దిల్లీ– ఆగ్రా ఎక్స్‌ప్రెస్ రహదారిపై ఏడు బస్సులు, మూడు కార్లు ఢీకొన్నాయి. భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగురు సజీవ దహనం కాగా, 25 మందికిపైగా గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మధురలో బల్దేవ్ పోలీస్ స్టేషన్? ప్రాంతంలో మైలురాయి నంబర్ 127 సమీపంలో జరిగింది. పొగ మంచు కారణంగా ఏడు బస్సులు, మూడు కార్లు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన 25 మందిని ఆస్పత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో సీనియర్ జిల్లా అధికా



రులు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో వాహనాలు పూర్తిగా కాలిపోయాయి.ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం యోగి ఈ రోడ్డు ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.దట్టమైన పొగమంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ శ్లోక్ కుమార్ తెలిపారు. అయోధ్య నుంచి దిల్లీ వెళ్తున్న బస్సులు ఢీకొన్నాయని ఆ తర్వాతే మంటలు చెలరేగాయని తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు, అగ్నిమాపక దళం ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయని తెలిపారు.

# మావోయిస్టు హింసాత్మక ఘటనలు 81శాతం తగ్గుముఖం


**న్యూ ఢిల్లీ :** గత 15 సంవత్సరాల్లో వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన హింసాత్మక సంఘనటలు తగ్గుముఖం 89శాతం వరకు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోందన్నారు. పౌరులు, సిబ్బంది మరణాలు 2010లో గరిష్టంగా 1,005 ఉండగా.. 91శాతం తగ్గి 2025 నాటికి 95కు చేరాయని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య ఏప్రిల్ 2018లో 126 నుంచి 90కి, జులై




2021లో 70కి, ఏప్రిల్ 2024లో 38కి, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 18, అక్టోబర్ వరకు కేవలం 11కి తగ్గాయన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలు మాత్రమే ప్రభావిత జిల్లాలుగా వర్గీకరించామన్నారు.గిరిజన, మారుమూల ప్రాంతాల అభివ ృద్ధిపై ప్రభుత్వం ద ృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించిందన్నారు. మెరుగైన శాంతిభద్రతలు, భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల పెరుగులతో సహా మెరుగైన ఆర్థిక అభివ ృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని స ృష్టించాయన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరేలా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమగ్ర లొంగుబాటు- పునరావాస విధానాలను రూపొందించాయన్నారు.

# లడఖ్‌లో పాత హ్యాండ్ గ్రెనేడ్ కలకలం

**లడఖ్ :** ద్రాస్ సెక్టార్ లో పాత హ్యాండ్ గ్రెనేడ్ ఒకటి కలకలం రేపింది. పండ్రాస్ గ్రామం లోని నది సమీపంలో ఈ హ్యాండ్ గ్రెనేడ్‌ను ఆర్మీ జవాన్ లు గుర్తించారు. వెంటనే దీనిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత పోలీసులు, జవాన్‌లు కలిసి ఆ హ్యాండ్ గ్రెనేడ్‌ను ధ్వంసం చేశారు.ఈ విషయాన్ని లడఖ్ పోలీసులు మీడియాకు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. అసలు ఆ హ్యాండ్ గ్రెనేడ్ అక్కడికి ఎలా వచ్చింది..? అది ఎన్నేళ్ల క్రితం నాటిది..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# కుర్రాళ్లకు జాక్‌పాట్ రూ.14.20 కోట్లు పలికిన చిచ్చరపిడుగులు


ఐపీఎల్ మినీ వేలంలో కుర్రాళ్లు సైతం భారీ ధర పలుకుతున్నారు. దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తున్న.. వికెట్ల వేటతో రెచ్చిపోతున్న ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోటీశ్వరులను చేస్తున్నాయి. జమ్ముకశ్మీర్ పేసర్ అకీబ్ దార్ రూ.8.40 కోట్లు పలకగా.. ఉత్తరప్రదేశ్ కుర్రాడు ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్లు కొల్లగొట్టాడు. మరో యంగ్‌స్టర్ కార్తిక్ శర్మ ను సైతం రూ.14.20 కోట్లకు దక్కించుకుంది చెన్నై సూపర్ కింగ్స్.దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న కుర్రాళలు ఐపీఎల్ వేలంలో కోట్లు పలుకుతున్నారు. విధ్వంసక ఆటగాడైన ప్రశాంత్ వీర్ రూ.30 లక్షలతో వేలంలోకి రాగా.. అతడిని రూ.14.20 కోట్లకు పట్టేసింది చెన్నై సూపర్ కింగ్స్. అలానే వికెట్ కీపర్, బ్యాటర్ అయిన కార్తిక్ శర్మ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పోటీపడిన సీఎస్కే చివరకు రూ.14.20 కోట్లకు దక్కించుకుంది. నిఖార్సైన రవీంద్ర జడేజా స్థానాన్ని వీరిలో భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే ప్రశాంత్, కార్తిక్‌లై చెన్నై ఫ్రాంచైజీ కోట్లు కుమ్మరించిందిలెఫ్ట్‌హ్యాండ్ బ్యాటరైన ప్రశాంత్ ఇటీవల యూపీ టీ20లో 155.34 స్ట్రయిక్ రేటుతో 320 పరుగులు సాధించాడు. బంతితోనూ రాణించి 8 వికెట్లు కూల్చాడీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆరు ఇన్నింగ్స్‌ల్లో 112 రన్స్.. బంతితోనూ తిప్పేస్తూ 9 వికెట్లు పడగొట్టాడు. 19 ఏళ్ల కార్తిక్ ఇప్పటివరకూ టీ20ల్లో 12 మ్యాచుల్లో 162.93 స్ట్రయిక్ రేటుతో 334 పరుగులు సాధించాడు.

# కామెరాన్ గ్రీన్‌ను రికార్డు ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం ప్రారంభమైంది. వేలం ప్రారంభానికి ముందు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తర్వాత ఐపీఎల్ వేలం మొదలు కాగా.. మొదట రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ వేలానికి వచ్చాడు. అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్ వేలానికి రాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు అతన్ని దక్కించుకుంది. టీమిండియా మాజీ ఆటగాడు, ప ృథ్వీ షా వేలంలోకి రాగా.. ఫ్రాంచైజీలు అతన్ని పట్టించుకోలేదు. రూ.75లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి రాగా.. అతని వైపు ఆసక్తిని చూపించలేదు. ఆ తర్వాత రూ.కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చిన డెవాన్ కాన్వేని సైతం పట్టించుకోకపోవడంతో అమ్ముడుపోలేదు. ఆ తర్వాత వేలానికి వచ్చిన కామెరాన్ గ్రీన్ రూ.2కోట్ల బ్రేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. ప్రారంభంలో ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపించారు.ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ పోటీ పడింది. కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ సైతం పోటీపడ్డాయి. దాంతో రూ.13కోట్ల వరకు ధర పెరగ్గా.. ఆ తర్వాత సీఎస్‌కే సైతం వేలంలోకి ఎంట్రీ ఇచ్చింది. చెన్నై, కేకేఆర్ మధ్య పోటీలు రసవత్తరంగా సాగింది. చివరకు కేకేర్ కామెరాన్ గ్రీన్‌ను రూ.25.20కోట్ల కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు జరిగిన వేలాల్లో అత్యధిక ధరను దక్కించుకున్న మూడో ప్లేయర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ నిలిచాడు. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషబ్ పంత్ నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27కోట్లకు దక్కించుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్ జట్టు రూ.26.75కోట్లకు శ్రేయాస్ అయ్యర్‌ను కొనుగోలు చేసింది. తాజాగా కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్ల ధరతో మూడో స్థానంలో నిలిచాడు. అయితే, అత్యధిక ధరకు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఇదిలా ఉండగా.. గ్రీన్ తర్వాత వేలంలోకి వచ్చిన ముంబయి ఆటగాడు సరారేజ్ ఖాన్‌ను తీసుకునేందుకు జట్లు ఆసక్తి చూపించకపోవడంతో అమ్ముడుపోలేదు.

## రూ.7కోట్లకు వెంకటేశ్ అయ్యర్‌ను కొనుగోలు చేసిన ఆర్‌సీబీ




ఐపీఎల్ వేలం 2026 సీజన్‌కు ముందు మంగళవారం అబుదాబి వేదికగా మినీ వేలం మొదలైంది. పది జట్లలో 77 స్లాట్స్ ఖాళీగా ఉండగా.. వేలంలో 350 మంది క్రికెటర్లు తమ అద ృష్టాన్ని అద ృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ జాబితాలో భారత జట్టు ఆటగాళ్లు ప ృథ్వీ షా, సరారేజ్ ఖాన్, వెంకటేశ్ అయ్యర్‌తో పాటు కామెరాన్ గ్రీన్ వంటి విదేశీ ఆటగాళ్లు సైతం ఉన్నారు. మినీ వేలం కోసం క్రికెటర్లు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 350 మంది క్రికెటర్లతో షార్ట్‌లిస్ట్ చేశారు. వీరిని వివిధ వర్గాలుగా విడదీశారు. మొత్తంలో 16 క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్స్ (జాతీయ జట్టుకు ఆడిన ప్లేయర్స్), 98 మంది క్యాప్డ్ ఓవర్సీస్ (జాతీయ జట్టుకు ఆడిన విదేశీ ప్లేయర్లు) ఉన్నారు. ఇక అన్‌క్యాప్డ్ పేయర్ల విషయానికి వస్తే 230 మంది అన్‌క్యాప్డ్ భారత ఆటగాళ్లు, 14 మంది అన్‌క్యాప్డ్ ఓవర్సీస్ ప్లేయర్స్ వేలంలో ఉన్నారు. వీరితో పాటు అసోసియేట్ దేశానికి చెందిన ఒక క్రికెటర్ సైతం వేలంలో తన అద ృష్టాన్ని పరీక్షించుకున్నాడు.ఇప్పటి వరకు జరిగిన వేలంలో ఆస్ట్రేలియా ప్లేయర్ కామెరాన్ గ్రీన్ అత్యధికంగా రూ.25.20 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్‌లో అత్యధిక ధరకు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఆ తర్వాత వెంకటేశ్ అయ్యర్‌ను బెంగళూరు రాయల్ చాలెంజర్స్ రూ.7కోట్లకు కొనుగోలు చేసింది. వెంకటేశ్ అయ్యర్ కోసం కేకేఆర్, ఆర్‌సీబీ పోటీపడ్డాయి. చివరకు ఆర్‌సీబీ రూ.7కోట్లకు తీసుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో వేలానికి వచ్చిన గస్ అట్కిన్సన్, రచిన్ రవీంద్ర, లియామ్ లివింగ్ స్టోన్ ప్రస్తుతం అమ్ముడవలేదు. రూ.2కోట్ల బేస్ ప్రైజ్ వేలంలోకి వచ్చిన ముగ్గురిని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. అలాగే, రూ.1కోటి బేస్ ప్రైజ్‌తో వచ్చిన వియాన్ ముల్డర్‌ను సైతం ఏ జట్టు తీసుకోలేదు. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగాను రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు లక్నో జట్టు తీసుకుంది. దీపక్ హుడా (రూ.75 లక్షలు)ని తీసుకునేందుకు జట్లు ఆసక్తి చూపించలేదు.

# జట్టుకు సీఈవోలా ఫీలవ్వకూడదు గంభీర్‌కు హర్ష భోగ్లే హెచ్చరిక




టీమిండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి.. నేటి వరకు జట్టు ఫలితాలు మిశ్రమంగానే ఉన్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లను భారత్ గెలిచినప్పటికీ.. టెస్టుల్లో స్వదేశంలోనే న్యూజిలాండ్, సౌతాఫ్రికా చేతిలో వైట్ వాష్ అవ్వడం విమర్శలకు దారి తీసింది. గంభీర్ నిర్ణయాల వల్లే జట్టుకు వరసు ఓట ములు తప్పట్లేవని అభిమానుల నుంచి క్రికెట్ మాజీల వరకు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో గంభీర్ పని తీరుపై ప్రముఖ వ్యాఖ్యాత హర్ష భోగ్లే కీలక సూచనలు చేశాడు. తనను తాను సీఈవోలా భావించ కూడదు. ఆయన కన్సల్టెంట్ పాత్రలో ఉండాలి. జట్టును నడిపిం చేది కెప్టెన్. 'ఈ జట్టంతా నేనే నడుపుతున్నా' అన్న భావన ఆయనకు రాకూ డదు. కోచ్ ఉన్నా కూడా జట్టుకు సంబంధించిన నిర్ణయాలన్నీ తీసుకునేది కెప్టెన్‌నే. కెప్టెన్ డగౌట్‌లో ఉండగానే బ్యాటింగ్ ఆర్డర్ ఎవరు మారుస్తు న్నారు? అతి ప్రయోగాలు అనర్థాలకు దారి తీస్తాయి' అని భోగ్లే అసహన ం వ్యక్తం చేశాడు.దీనిపై దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ షాన్ పొలాక్ స్పందిం చాడు. 'ఫ్రాంచైజీ క్రికెట్‌లో కొంతమేర కోచ్‌ల పాత్ర పెరుగుతోంది. ఆటగాళ్లు మ్యాచ్‌కు రెండు రోజుల ముందు మాత్రమే జట్టులో చేరే పరిస్థితులు ఉన్నాయి. కానీ జాతీయ జట్లలో మాత్రం కెప్టెన్ అధికారాన్ని కాపాడుకోవాల్సిందే. మైదానంలో నిర్ణయాలు తీసుకునేది అతడే. కెప్టెన్ ప్రమేయం లేకుండా ఏ నిర్ణయం తీసుకోవద్దు' అని అభిప్రాయపడ్డాడు.ఆ లైన్ దాటొద్దు.ఇటీవల వన్డేల్లో ఫ్లోటింగ్ బ్యాటింగ్ ఆర్డర్ విధానాన్ని గంభీర్ సమర్థించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ స్పందించాడు. 'ఫ్లోటింగ్ లైనప్ నాకూ నచ్చుతుంది. కానీ అది చాలా సున్నితమైన విషయం. ఆటగాళ్ల పాత్రలతో అతిగా ప్రయోగాలు చేయకూడదు. టాప్ ఆర్డర్, మిడిల్ ఆర్డర్, టెయిల్ ఎండర్స్ అనే మూడు విభాగాల మధ్య సృజనాత్మకత చూపించొచ్చు. కానీ ఆ 'ఫైన్ లైన్' దాటకూడదు' అని హెచ్చరించారు.

# ఆల్ టైం రికార్డ్ స్థాయికి కుప్పకూలిన రూపాయి



దేశ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నడూ ఎదుర్కొని గడ్డు పరిస్థితిని రూపాయి ఎదుర్కొంటోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పాతాళానికి పడిపోతుంది. ఆల్ టైం రికార్డ్ కనిష్ట స్థాయికి దిగజారుతూనే ఉంది. సోమవారం 90.78 వద్ద ముగిసిన రూపాయి.. మంగళవారం ఏకంగా 5 పైసలు క్షీణించిన రూపాయి.. 90.83కి చేరుకుని జీవినకాల కనిష్ట స్థాయిని నమోదు చేసింది. చరిత్రలో ఇప్పటివరకు ఇదే అత్యంత తక్కువ స్థాయికి మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గత కొద్దిరోజులుగా బ్రేకుల్లేకుండా పడిపోతూనే వస్తున్న రూపాయి.. ప్రస్తుత పరిస్థితుల్లో రానున్న రోజుల్లో మరింతగా పతనమయ్యే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నాయి. దీని వల్ల విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరగడం వల్ల ప్రజలపై నేరుగా ప్రభావం పడనుందిఏయే ధరలు పెరగనున్నాయంటే..?మొబైల్, టీవీల తయారీకి ఉపయోగపడే చిప్స్, బోర్డుల వంటి వాటిని మనం విదేశాల నుంచి ఎక్కువ దిగుమతి చేసుకుంటున్నాం. దీని వల్ల తయారీ కంపెనీలపై భారం పడనుంది. దీంతో టీవీలు, స్మార్ట్‌ఫోన్ ధరలను పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. జనవరి నుంచి టీవీల ధరల 3 నుంచి 4 శాతం వరకు పెరిగే ఛాన్స్ ఉంది. ఇక మొబైల్ ధరలు కూడా భారీగా పెరిగే అవకాశముంది. దీంతో పాటు ప్రీపెయిడ్ రీఛార్జ్ ధరలను కూడా టెలికాం కంపెనీలు పెంచనుండటంతో మొబైల్ నిర్వాహణ సామాన్యులకు మరింత భారం కానుంది. అటు సెప్టెంబర్‌లో 32 అంగుళాలకు మించిన టీవీలపై కేంద్రం జీఎస్టీ తగ్గించింది. గతంలో 28 శాతం ఉండగా.. ఇప్పుడు 18 శాతానికి తగ్గించడంతో వాటి ధరలు రూ.4,500 వరకు తగ్గాయి. ఇప్పుడు ఆ ధరలు కాస్త పెరగనున్నాయి. ఇక విదేశాల నుంచి దిగుమతి అయ్యే కార్ల ధరలు కూడా పెరగనున్నాయి. వీటితో పాటు ఇంట్లో వాడే ఎలక్ట్రానిక్ వస్తువులైన ఏసీ, వాషింగ్ మెషిన్, ఫ్రీజ్ వంటి ధరలు కూడా పెరిగే అవకాశముంది.కారణాలు ఇవే.రూపాయి విలువ కుప్పకూలడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒకటి ట్రంప్ టారిఫ్‌లు కారణం. దీని వల్ల భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీయులు ముందుకు రావడం లేదు. విదేశీయులు ఇక్కడ ఉన్న పెట్టుబడులను విదేశాలకు తరలిస్తున్నారు. అలాగే మన దేశ స్టాక్ మార్కెట్ నుంచి ఫండ్స్‌ను విత్ డ్రా చేసుకుంటున్నారు. అంతేకాకుండా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. రెండు దేశాల మధ్య డీల్ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశాలు ఉన్నాయి. రూపాయి విలువ క్షీణించడానికి ఇవే కారణాలుగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అకౌంట్లోకి డబ్బులు



మీ జీతంలో ప్రావిడెంట్ ఫండ్ కట్ అవుతుందా? అయితే మీకే ఈ గుడ్‌న్యూస్. 2025-26 ఆర్థిక సంవత్సరానికి %ాఖీ%పై వడ్డీ రేటును పెంచడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్ణయం దేశంలోని కోట్లాది మంది ఉద్యోగులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రావిడెంట్ ఫండ్ పై వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి పెంచే అవకాశం ఉంది. అంటే దాదాపు 50 బేసిస్ పాయింట్ల పెరుగుదల ఉండవచ్చు. ఇది జరిగితే దాదాపు 8 కోట్ల మంది ఖాతాదారులు లాభపడతారు.ప్రభుత్వం వార్షిక ప్రాతిపదికన ఖాతాపై వడ్డీని జమ చేస్తుంది. వడ్డీ రేటు 8.75 శాతం అయితే, మీ ప్రావిడెంట్ ఫండ్‌లో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. ఉదాహరణకు మీ ఖాతాలో రూ.5 లక్షలు ఉంటే పెరిగిన వడ్డీ రేటును బట్టి మీరు సుమారు రూ.40,000 నుండి రూ.42,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ పెరుగుదల దీర్ఘకాలంలో మీ భవిష్యత్తును మరింత సురక్షితంగా చేస్తుంది. ఈ ప్రతిపాదనను ??సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ తదుపరి సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశం తర్వాత వడ్డీ రేటుకు తుది ఆమోదం లభించే అవకాశం ఉంది.జనవరి నెలలో ప్రభుత్వం దీనిపై తుది నిర్ణయం తీసుకోవచ్చని, ఆ తర్వాత వడ్డీ మొత్తాన్ని ఖాతాల్లో జమ చేస్తామని భావిస్తున్నారు. వడ్డీ రేట్ల పెరుగుదల, దాని ప్రయోజనాల గురించి ఒక ఆర్థిక నిపుణుడితో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ సంభాషణలో పై వడ్డీ పెరుగుదల వల్ల ఉద్యోగులు ఎలా, ఎంతవరకు ప్రయోజనం పొందుతారో నిపుణుడు వివరించారు. కు సంబంధించిన అన్ని ముఖ్యమైన అంశాలపై వివరణాత్మక సమాచారం కోసం మీరు ఈ ప్రత్యేక వీడియోను చూడవచ్చు

# బ్యాంక్ నుంచి ఒక్క రూపాయి తీయకుండా లగ్జరీ లైఫ్ గడుపుతున్న కుటుంబాలు! ఐటీ శాఖకు డౌట్ వచ్చి ఆరా తీయగా



ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలో ఆదాయపు పన్ను శాఖకు సంబంధించిన ఒక విచిత్రమైన కేసు వెలుగులోకి వచ్చింది. గత మూడు సంవత్సరాలుగా తమ బ్యాంకు ఖాతాలను ఉపయోగించని 40 మందికి పైగా మిలియనీర్ వ్యాపారవేత్తలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. తమ బ్యాంకు ఖాతాల నుంచి ఒక్క రూపాయి కూడా విత్‌డ్రా చేసుకోకుండా వ్యాపారవేత్తలు, వారి కుటుంబాలు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఆశ్చర్యకరంగా వారి ఖాతాల్లో బ్యాలెన్స్ పెరిగింది, కానీ ఖర్చుల కోసం డబ్బును విత్‌డ్రా చేసుకోలేదు. నోటీసులు అందుకున్న వారిలో సగానికి పైగా రియల్ ఎస్టేట్ రంగంలో పాల్గొన్నట్లు సమాచారం. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 142(1) కింద పత్రాలతో పాటు ఆదాయం, వ్యయాల పూర్తి వివరాలను శాఖ కోరింది.ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య గౌతమ్ బుద్ధ నగర్ కు మాత్రమే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఇలాంటి నోటీసులు జారీ అయ్యాయి. అయితే నోయిడా నుండి అత్యధిక సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఘజియాబాద్‌లో దాదాపు 12 మంది లక్షాధికారులకు ఇలాంటి నోటీసులు వచ్చాయి. వార్షిక సమాచార రిటర్న్ ) విశ్లేషించిన తర్వాత ఆ శాఖ ఈ నోటీసులు జారీ చేసింది.ప్రతి నెలా రేషన్ కోసం ఎంత ఖర్చు చేస్తారో తెలపాల్సిందిగా ఆ శాఖ పేర్కొంది, అందులో పిండి, బియ్యం, సుగంధ ద్రవ్యాలు, నూనె, గ్యాస్ మొదలైనవి ఉన్నాయి. కోటీశ్వరులు తమ విద్యుత్ బిల్లులు, బట్టలు, బూట్లు, పాలిష్, జుట్టు కత్తిరింపులు, సౌందర్య సాధనాలు, పెర్ఫ్యూమ్ ఖర్చులఖాతాల్లో బ్యాలెన్స్ పెరిగింది, కానీ ఖర్చుల కోసం డబ్బును విత్‌డ్రా గురించి సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. మరోవైపు సామాజిక కార్యక్రమాలకు చేసిన ఖర్చు గురించి సమాచారం అందించాలని ఆ శాఖ వారిని కోరింది. పిల్లల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, బట్టల ఖర్చుల గురించి కూడా ఆ విభాగం సమాచారం కోరింది. కారు నిర్వహణ ఖర్చుల నుండి కారు బీమా వరకు, ఆరోగ్య బీమా, భవన నిర్వహణ, భవన బీమా, జీవిత బీమా ఖర్చులను చెల్లించాలని కోరారు. బంధువులు, ఇతరులకు బహుమతులపై చేసిన ఖర్చుల వివరాలను కూడా ఆ శాఖ కోరింది. నెలవారీ రెస్టారెంట్ ఖర్చుల వివరాలను కూడా అందించాలని రెనేను కోరింది. అభ్యర్థించిన సమాచారాన్ని బ్రేక్‌డౌన్‌తో అందించాలని విభాగం పేర్కొంది. మరొక సభ్యుడు మొత్తం ఖర్చును భరిస్తే, వారి ఆదాయం, ఇంటి నుండి ఉపసంహరించుకున్న మొత్తం, రుజువుతో పాటు శాఖకు అందించాల్సి ఉంటుంది. తమ డబ్బును బ్యాంకుల్లో భద్రంగా పెట్టి, లెక్కల్లో చూపని లగ్జరీ లైఫ్ గడుపుతున్నట్లు ఐటీ శాఖ అనుమానం వ్యక్తం చేస్తుంది..అంతేకాకుండా దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ల కనీస కాలపరిమితిని ఏడు రోజులు ఉంచాలని %=దీ×% కోరింది. ఎఫ్‌డీ గడువు తేదీ సెలవు దినంలో వస్తే కస్టమర్ మరుసటి రోజు వడ్డీతో పాటు పూర్తి మొత్తాన్ని పొందుతారు. ఈ సందర్భంలో అదనపు రోజు వడ్డీని జోడించడం ద్వారా డబ్బును తిరిగి ఇవ్వవలసి ఉంటుంది. కస్టమర్ అడగకపోతే మునుపటి కాలపరిమితి, పాత వడ్డీ రేటు వద్ద ఎఫ్‌డీ స్వయంచాలకంగా పునరుద్ధరించలేరని ఆర్బీఐ నిబంధనలు చెబుతున్నాయి. బకాయి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో కస్టమర్ ప్రస్తుత వడ్డీ రేటు, పొదుపుపై ??వడ్డీ రేటు కంటే తక్కువ పొందుతారు. అయితే, అతను కొత్త ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో డబ్బును ఉంచుకోవచ్చు. రెండు సందర్భాలలో మాత్రమే ఈ నియమాలు వర్తించవు. కస్టమర్ సీనియర్ సిటిజన్ అయితే లేదా అతను బ్యాంకులో రూ. 3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంచుకుంటే. బ్యాంకులు స్వయంగా నిర్ణయించుకుంటాయి. రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన నియమాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. ఈ నియమాలు వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమలయ్యే అవకాశం ఉంది.

## జోడీల జాతర షురూ 2026లో సందడి చేయబోయే హీరో, హీరోయిన్స్



2026 రానుండటంతో ప్రతి ఒక్కరి చూపు తమ అభిమాన హీరో హీరోన్స్ పైనే ఉంటుంది.తమ అభిమాన హీరోల సినిమా రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఇక కొంత మందికి మాత్రం తమ ఫేవరెట్ హీరో, హీరోయిన్ కాంబోలో సినిమా రావాలనుకుంటారు. అయితే 20226లో క్రేజీ కాంబో ఉన్న మూవీస్ రిలీజ్ కానున్నాయంట. కాగా, ఇప్పుడు దాని గురించే వివరంగా తెలుసుకుందాం.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న సినిమా పెద్ది. ఈ మూవీ కోసం తెలుగు అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే క్రేజీ కాంబోతో తెరకెక్కుతున్న యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా మూవీ పెద్ది, 2026 మార్చిలో థియేటర్లో సందడి చేయనున్నట్లు సమాచారం.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న సినిమా పెద్ది. ఈ మూవీ కోసం తెలుగు అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే క్రేజీ కాంబోతో తెరకెక్కుతున్న యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా మూవీ పెద్ది, 2026 మార్చిలో థియేటర్లో సందడి చేయనున్నట్లు సమాచారం.అదే విధంగా బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ రాముడిగా, నేచరల్ బ్యూటీ సాయిపల్లవి సీతగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ రామాయణం కూడా 2026లో విడుదల కానున్నట్లు సమాచారం. ఈ మూవీపై కూడా టాలీవుడ్, బాలీవుడ్ అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.అదే విధంగా బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ రాముడిగా, నేచరల్ బ్యూటీ సాయిపల్లవి సీతగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ రామాయణం కూడా 2026లో విడుదల కానున్నట్లు సమాచారం. ఈ మూవీపై కూడా టాలీవుడ్, బాలీవుడ్ అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.2026లో అందాల ముద్దుగుమ్మ, యంగ్ బ్యూటీ శ్రీలీల రెండు సినిమాలతో సందడి చేయనుంది. ముఖ్యంగా ఇద్దరు క్రేజీ హీరోలతో ఈ చిన్నది జతకట్టనుంది. అందులో కార్తీక్ ఆర్యన్ ఒకరు. ఈ హీరో సరసన తూ మేరీ జిందగీ హై మూవీలో ఈ బ్యూటీ నటిస్తుంది.2026లో అందాల ముద్దుగుమ్మ, యంగ్ బ్యూటీ శ్రీలీల రెండు సినిమాలతో సందడి చేయనుంది. ముఖ్యంగా ఇద్దరు క్రేజీ హీరోలతో ఈ చిన్నది జతకట్టనుంది. అందులో కార్తీక్ ఆర్యన్ ఒకరు. ఈ హీరో సరసన తూ మేరీ జిందగీ హై మూవీలో ఈ బ్యూటీ నటిస్తుందిఅదే విధంగా ఇబ్రహీం అలీఖాన్ సరసన దిలేర్ అనే స్పోర్ట్స్ డ్రామా మూవీలో కూడా నటిస్తుంది. ఈ మూవీకి కయోజ్ ఇరానీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ కూడా 2026లో విడుదల కానుంది.అదే విధంగా ఇబ్రహీం అలీఖాన్ సరసన దిలేర్ అనే స్పోర్ట్స్ డ్రామా మూవీలో కూడా నటిస్తుంది. ఈ మూవీకి కయోజ్ ఇరానీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ కూడా 2026లో విడుదల కానుంది.మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది జోడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ జంటను వెండితెరపై చూడాలని చాలా మంది కోరుకుంటున్నారు. అయితే వీరి కాంబోలో దో దివానే షెహర్ మే అనే రొమాంటిక్ మూవీ తెరకెక్కుతుంది. అయితే ఈ సినిమా కూడా 2026 ఫిబ్రవరిలో విడుదల కానున్నట్లు తెలుస్తోంది.మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది జోడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ జంటను వెండితెరపై చూడాలని చాలా మంది కోరుకుంటున్నారు. అయితే వీరి కాంబోలో దో దివానే షెహర్ మే అనే రొమాంటిక్ మూవీ తెరకెక్కుతుంది. అయితే ఈ సినిమా కూడా 2026 ఫిబ్రవరిలో విడుదల కానున్నట్లు తెలుస్తోంది.

## లావణ్య త్రిపాఠి బర్త్ డే సెలబ్రేషన్స్



మెగా హీరో వరుణ్ తేజ్ సతీమణి.. హీరోయిన్ లావణ్య త్రిపాఠి సోమవారం (డిసెంబర్ 15) తన పుట్టిన రోజు సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మెగా, అల్లు కుటుంబీకులతో పాటు పలువరు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు లావణ్యకు బర్త్ డే విషెస్ చెప్పారు. ఇక వరుణ్ తేజ్ తన సతీమణికి స్పెషల్ విషెస్ చెప్పారు. లావణ్యతో వివిధ సందర్భాల్లో దిగిన బ్యూటిఫుల్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన వరుణ్ తేజ్ 'హ్యాపీ బర్త్ డే బేబీ'.. అంటూ భార్యపైతన ప్రేమను చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల లావణ్యకు బర్త్ డే విషెస్ తెలిపింది. అలాగే అభిమానులు కూడా మెగా కోడలికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ ఫొటోల్లో వరుణ్, లావణ్యల ముద్దుల కుమారుడు ఎక్కడైనా కనిపిస్తాడేమోనని అభిమానులు ఆసక్తిగా చూశారు. కానీ అదేమీ జరగలేదు. తమ కుమారుడి ముఖం కనిపించకుండా జాగ్రత్త పడ్డారు వరుణ్- లావణ్య.మిస్టర్, అంతరిక్షం చిత్రాల్లో హీరో, హీరోయిన్లుగా నటించారు వరుణ్- లావణ్య. ఇదే సమయంలో ప్రేమలో పడ్డారు. సుమారు ఏడేళ్ల పాటు ప్రేమలో మునిగి తేలారు. 2023లో వీళ్లిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో కుమారుడు జన్మించారు. అనంతరం కొణిదెల ఫ్యామిలీకి ఇష్ట దైవమైన హనుమంతుడి పేరు వచ్చేలా తమ కుమారుడికి వాయువ్ తేజ్ కొణిదెల అని పేరు పెట్టుకున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం 'కొరియన్ కనకరాజ్' అనే హారర్ కామెడీ మూవీలో నటిస్తున్నాడు వరుణ్. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఫేమ్ మేర్లపాక గాంధీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక లావణ్య త్రిపాఠి విషయానికి వస్తే.. అథర్వ మురళితో కలిసి ఆమె నటించిన 'టన్నెల్' మూవీ ఈ సెప్టెంబర్ 12న థియేటర్లలో విడుదలైంది. ఇటీవలే ఓటీటీలోకి కూడా వచ్చిన ఈ సినిమాకు మంచి స్పందన వచ్చింది

## శృతిహాసన్ టు మౌనీ రాయ్



సినిమా అనేది గ్లామర్ వరల్డ్. అందంగా ఉన్న వాళ్లకు మాత్రమే ఇక్కడ అవకాశాలు లభిస్తాయి. అందుకే అందంగా ఫిట్‌నెస్, ఫుడ్‌తోపాటు కొన్నిసార్లు ప్లాస్టిక్ సర్జరీలు కూడా చేయించుకుంటారు సెలబ్రిటీలు. ఈ కల్చర్ ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ.. కొన్నేళ్ల నుంచి సర్జరీ చేయించుకుని తమ అందానికి మరిన్ని మెరుగులు దిద్దుకునేందుకు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు నేటి తారలు. హీరోయిన్లు మాత్రమే ఎక్కువగా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటున్నారని టాక్‌స్టార్ ఇమేజ్ ఉన్నప్పటికీ దానిని మరింత పెంచుకునేందుకు తమ అందానికి మెరుగులు దిద్దుకోవడానికి ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్న స్టార్లు ఎవరు అనేది తెలుసుకుందాం. .ప్రియాంక చోప్రా బాట్చ్ నోస్ సర్జరీమిస్ వరల్డ్ కిరీటం అందుకున్న'ర్వాత నాసల్ పాలిప్ తొలగించే సర్జరీలో డాక్టర్ మిస్టేక్ చేశారు. దీంతో ముఖం పూర్తిగా మారిపోయింది. దాంతో మూడు సినిమా అవకాశాలు కోల్పోయింది. 'డీప్ డిప్రెషన్‌లోకి వెళ్లాను. కెరీర్ అయిపోయిందని అనుకున్నాను' అని ప్రియాంక పలుమార్లు చెప్పింది. తర్వాత కరెక్టివ్ సర్జరీలతో సరిచేసుకుంది.అనుష్క శర్మ లిప్ జాబ్ ట్రోలింగ్'బాంబే వెల్వెట్' కోసం లిప్ ఎన్‌హాన్స్‌మెంట్ చేయించుకున్న అనుష్కకు పెదాలు పఫ్ఫీగా మారాయి. కాఫీ విత్ కరణ్ షోలో కనిపించినప్పుడు భారీ ట్రోలింగ్ ఎదురైంది. తర్వాత "టెంపరరీ టూల్ వాడాను" అని చెప్పినా, లిప్ జాబ్ అని అందరూ అనుకున్నారు.అయేషా టకియా ఓవర్‌డన్ లిప్ ఫిల్లర్స్'వాంటెడ్' బ్యూటీ ఐషా లిప్ ఫిల్లర్స్, చీక్ ఎన్‌హాన్స్‌మెంట్స్ చేయించుకుంది. దీంతో పెదాలు అన్‌నేచురల్‌గా పఫ్ఫీ అయ్యాయి. ముఖం పూర్తిగా మారిపోయింది. సోషల్ మీడియాలో భారీ ట్రోలింగ్ ఎదుర్కొంది.రాఖీ సావంత్ మల్టిపుల్ సర్జరీలు రాఖీ బ్రెస్ట్ ఇంప్లాంట్స్, లిప్, నోజ్ సర్జరీలు చేయించుకున్నానని ఓపెన్‌గా చెప్పింది. "భగవాన్ ఇవ్వనిది డాక్టర్ ఇచ్చాడు" అని తెలిపింది కూడా. అన్‌నేచురల్ లుక్ వల్ల విమర్శలు ఎదుర్కొంది.కోయెనా మిత్ర నోజ్ జాబ్ డిజాస్టర్ 'సాకి సాకి' గర్ల్ కోయెనా 2010లో రైనోప్లాస్టీ (నోజ్ సర్జరీ) చేయించుకుంది. సర్జరీ తప్పుగా జరిగి ఎముకలు వాచిపోయాయి, ముక్కు ఆకారం పూర్తిగా మారిపోయింది. మరో సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీంతో కెరీర్ దెబ్బతింది. ఇండస్ట్రీ నుంచి దూరమైంది. ఒక ఇంటర్వ్యూలో "3 ఏళ్లు టార్చర్ అనుభవించాను" అని చెప్పింది కోయెనా.శ్రుతి హాసన్ నోస్ జాబ్ ఫిల్లర్స్తన ప్లాస్టిక్ సర్జరీల గురించి ఓపెన్‌గా మాట్లాడిన కొద్ది మంది సెలబ్రిటీల్లో ఒకరు శ్రుతి హాసన్. మొదటి సినిమా తర్వాత నోస్ బ్రేక్ అయినందున రైనోప్లాస్టీ చేయించుకుంది. "నా ముక్కు బ్రోకెన్, దాన్ని ప్రెట్టీగా మార్చుకున్నాను. ఇది నా ముఖం, నా ఛాయిస్" అని చెప్పింది. ఫిల్లర్స్ కూడా వాడినట్లు తెలిపింది. చాలామంది ఆమె సర్జరీని సక్సెస్‌ఫుల్‌గా చూస్తారు. మరింత అందంగా కనిపిస్తోందని పొగుడుతారు.మౌనీ రాయ్ ఓవర్ ఫిల్లర్స్ ఇతర ప్రొసీజర్స్ టీవీ నుంచి బాలీవుడ్‌కు వచ్చిన మౌనీ రాయ్ రూపంలో మార్పు గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. లిప్ ఫిల్లర్స్, చీక్ ఎన్‌హాన్స్‌మెంట్, బోటాక్స్ ఎక్కువ చేయించుకున్నట్లు రూమర్స్ ఉన్నాయి. ముందు సింపుల్ లుక్‌లో ఉండేది. ఇప్పుడు అన్‌రికగ్నైజబుల్‌గా మారిందని ట్రోలింగ్ ఎదురవుతుంటాయి. మౌనీ ఈ ఆరోపణలను డినై చేస్తుంది.ప్రీతి జింటా %-% బోటాక్స్ %ద% ఇతర ఎన్‌హాన్స్‌మెంట్స్డింపుల్ బ్యూటీ ప్రీతి జింటా బోటాక్స్, ఫేస్ లిఫ్ట్, చీక్ ఫిల్లర్స్ చేయించుకున్నట్లు రూమర్స్ ఉన్నాయి. ముందు బబ్లీ లుక్‌లో ఉండేది. ఇప్పుడు ముఖం టైట్‌గా, అన్‌నేచురల్‌గా కనిపిస్తోందని ట్రోలింగ్స్ ఎదుర్కొంటుంది ఈ బ్యూటీ. కాఫీ విత్ కరణ్‌లో ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్న వారిలో తుషార్ కపూర్ ఆమె పేరు చెప్పిన సంఘటన వివాదాస్పదమైంది. అయితే ప్లాస్టిక్ సర్జరీ రూమర్లను ప్రీతి జింటా ప్రతిసారీ డినై చేస్తుంది.

## బ్లాక్ డ్రెస్‌లో మతిపోగొట్టే అందాలు



అందాల ముద్దుగుమ్మ మీర్నా మీనన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన క్యూట్ క్యూట్ అందాలతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. తాజాగా ఈ అందాల చిన్నది అదిరిపోయే స్టిల్స్‌లో అభిమానులను ఆకట్టుకుంటుంది.తమిళ సినిమాతో హీరోయిన్‌గా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ మీర్నా మీనన్. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. మంచి మంచి అవకాశాలు అందుకుంది.తమిళ సినిమాతో హీరోయిన్‌గా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ మీర్నా మీనన్. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. మంచి మంచి అవకాశాలు అందుకుంది.ఈ ముద్దుగుమ్మ రజనీకాంత్ జైలర్ మూవీలో నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత అల్లరి నరేష్ సరసన ఉగ్రం సినిమాలో నటించింది. కానీ ఈ ముద్దుగుమ్మ నటించిన ఏ సినిమాలు అంతగా హిట్ అవ్వకపోవడంతో, ఈ బ్యూటీకి సినిమా అవకాశాలు కాస్త తగ్గాయనే చెప్పాలి.ఈ ముద్దుగుమ్మ రజనీకాంత్ జైలర్ మూవీలో నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత అల్లరి నరేష్ సరసన ఉగ్రం సినిమాలో నటించింది. కానీ ఈ ముద్దుగుమ్మ నటించిన ఏ సినిమాలు అంతగా హిట్ అవ్వకపోవడంతో, ఈ బ్యూటీకి సినిమా అవకాశాలు కాస్త తగ్గాయనే చెప్పాలి.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు అడపాదడపా సినిమాల్లో ఛాన్స్ రావడంతో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు అడపాదడపా సినిమాల్లో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తున్నట్లు సమాచారం.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్లాక్ కలర్ అవుట్ ఫిట్‌లో తన అంద చందాలతో కుర్రకారును మాయ చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్లాక్ కలర్ అవుట్ ఫిట్‌లో తన అంద చందాలతో కుర్రకారును మాయ చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## చివరి వారంలోనూ అదే రచ్చ

బిగ్ బాస్ సీజన్ 9 లాస్ట్ కు వచ్చేసింది. ఈ వారంతో బిగ్ బాస్ సీజన్ 9 పూర్తికానుంది. గతవారం హౌస్ నుంచి ఇద్దరూ ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేశారు. శనివారం ఎపిసోడ్ లో సుమన్ శెట్టి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చాడు. ఆతర్వాతి ఎపిసోడ్ లో భరణి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చాడు. దాంతో హౌస్ లో టాప్ 5 మెంబర్స్ ఉన్నారు. ఇమ్మాన్యుయేల్, తనూజ, సంజన, డీమన్ పవన్, కళ్యాణ్ హౌస్ లో ఉన్నారు. వీరిలో ఒకరు బిగ్ బాస్ సీజన్ 9 విన్నర్ అవ్వనున్నారు. కాగా కళ్యాణ్, తనూజ మధ్య రేస్ నడుస్తుంది. ఈ ఇద్దరిలోనే ఒకరు విన్నర్ అవ్వనున్నారని ప్రేక్షకులు ఫిక్స్ అయ్యారు. బయట ఓటింగ్ లో కూడా కళ్యాణ్ టాప్ లో దూసుకుపోతున్నాడు. కళ్యాణ్ తర్వాత తనుజ ఓటింగ్ లో టాప్ ప్లేస్ లో ఉంది.ఇక నేటి ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమోను విడుదల చేశారు. ఈ ప్రోమోలో వన్స్ మోర్ అంటూ మరో టాస్క్ ఇచ్చాడు. బెలూన్ టాస్క్ ఇచ్చాడు. హౌస్ లో ఉన్న ఆరుగురిలో జోడీగా ఎవరు ఉంటారు అనేది మీరే డిసైడ్ అవ్వండి అని చెప్పారు. దాంతో హౌస్ లో డిస్కషన్ మొదలైంది. సంచలక్ గా డీమన్ ఉండాలని ఇమ్మాన్యుయేల్ , తనూజ చెప్పడంతో డీమన్ దానికి ఒప్పుకోలేదు. నేను కూర్చొను, కావాలంటే మీరు కూర్చోండి అంటూ తేల్చిచెప్పాడు. ఈరోజు నన్ను కూర్చోబెడితే .. రేపటి నుంచి అస్సలు కూర్చోవాల్సి వచ్చినప్పుడు నేను అస్సలు కూర్చొను అని చెప్పాడు. కానీ చివరకు డీమన్ సంచలక్ గా చేశాడు.



## స్టార్ హీరోతో సినిమా కోసం క్యూలో ముగ్గురు యంగ్ డైరెక్టర్లు



ఒక్క సినిమా హిట్ అయితే చాలు డైరెక్టర్లు ఆ హీరో డేట్స్ కోసం క్యూ కడతారు. వరుసగా మంచి స్టోరీలు ఎంపిక చేసుకుంటూ విభిన్నంగా సినిమాలు చేస్తుంటే ఇంకేముంది ఆ హీరో కోసం డైరెక్టర్లు ఎదురుచూస్తారు. యంగ్ డైరెక్టర్లు అయితే ఆ హీరోల కోసం ప్రత్యేకంగా స్టోరీలు రాస్తారు కూడా. ప్రస్తుతం అదే ట్రెండ్ కొనసాగుతోంది ఆ స్టార్ హీరోకు. వరుసగా సినిమాలు చేస్తున్నా కథల ఎంపికలో విభిన్నత్వానికి ప్రాధాన్యత ఇస్తుండడంతో డైరెక్టర్ల చూపు ఆ హీరోపై పడింది. ఇంతకీ ఆ హీరో ఎవరు? డైరెక్టర్లు టాలీవుడ్‌లో మార్కెట్ భారీగా పెరిగింది. అభిమానుల లవ్, కమర్షియల్ విలువలతో ఆకట్టుకున్న ఈ హీరో కాల్‌షీట్ల కోసం యంగ్ దర్శకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు. ఇటీవల అన్నగారు వస్తారు ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కార్తీ ఈ రహస్యాన్ని బయటపెట్టాడు. చాలా మంది దర్శకులు నా డేట్స్ కోసం క్యూ కట్టారు. కథలు విన్నానని అయితే ఎవరికీ ఓకే చెప్పలేదని మాత్రం స్పష్టంగా చెప్పాడు కార్తీ.ఈ లిస్ట్‌లో మొదటివాడు శివ నిర్వాణ. ఈ హిట్ దర్శకుడు కార్తీకి ఒక ఆకర్షణీయ కథ నెరేట్ చేశాడు. కానీ, కథా నిర్మాణం వర్కవుట్ కాలేదు. ఆ కథనే తర్వాత రవితేజకు చెప్పి ఓకే చేయించుకున్నారనే వార్తలు వస్తున్నాయి. రవితేజతో శివ నిర్వాణ కొత్త ప్రాజెక్ట్ ఫిక్స్ అయ్యే అవకాశం ఉందని ఇండస్ట్రీ సర్కిల్స్‌లో చర్చ.తర్వాత లైన్‌లో ఉన్నది వెంకీ కుడుముల. వెంకీ కూడా కార్తీకి స్క్రిప్ట్ వినిపించాడు. కార్తీ కూడా విని నవ్వారట కానీ మరో కథ చేయాలని సూచించినట్టు తెలుస్తోంది. వెంకీ ఇప్పుడు కొత్త ఐడియాల కోసం ఎదురుచూస్తున్నారని టాక్. అలాగే, నాని హీరోగా 'సరిపోదా శనివారం'తో సెన్సేషనల్ హిట్ ఇచ్చిన వివేక్ ఆత్రేయ కూడా కార్తీని కలిసాడట. ఒక ఎమోషనల్ థ్రిల్లర్ కథ చెప్పి, త్వరలో పూర్తి స్క్రిప్ట్ ప్రెజెంట్ చేయనున్నాడని తెలుస్తోంది. కార్తీ దీనిపై పాజిటివ్‌గా స్పందించాడని సమాచారం.కార్తీ ప్రస్తుతం 'హిట్ 4'లో లీడ్ రోల్ చేయడానికి రెడీ అవుతున్నాడు. దర్శకుడు శైలేష్ కొలను స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఈ యంగ్ డైరెక్టర్ల కథలు ఆయన షెడ్యూల్‌ను మరింత బిజీ చేస్తున్నాయి. కార్తీ టాలీవుడ్‌లో మరిన్ని హిట్స్ అందుకుని, పాన్-ఇండియా స్టార్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఈ క్యూలో ఉన్న ముగ్గురు దర్శకుల్లో ఎవరికి మొదట గ్రీన్ సిగ్నల్ ఇస్తాడో చూడాలి!


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com